


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 21-09-2019 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 11 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కార్పొరేట్ పన్ను తగ్గింపు నిర్ణయం చరిత్రాత్మకం



న్యూఢిల్లీ: ఆర్థిక మందగమనం నేపథ్యంలో దేశీయ కంపెనీలు, నూతన తయారీ రంగ సంస్థలకు కార్పొరేట్ పన్నులు తగ్గిస్తూ తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. కార్పొరేట్ పన్ను తగ్గింపు చారిత్రక నిర్ణయమని అన్నారు. వ్యాపారం చేయడానికి భారత్‌ను అనువైన దేశంగా మలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి గత కొద్ది వారాలుగా తాము తీసుకుంటున్న చర్యలే నిదర్శనమే అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు అవకాశాలను మెరుగుపరిచి, భారత ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే తమ లక్ష్యమని ఓ ట్వీట్‌లో మోదీ పేర్కొన్నారు 'కార్పొరేట్ పన్ను తగ్గింపు చారిత్రాత్మకం. మేక్ ఇన్ ఇండియాకు ఉద్దీపన కలిగించి, ప్రపంచ దేశాల నుంచి ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడం, ప్రైవేటురంగంలో పోటీతత్వాన్ని పెంచడం, మరిన్ని ఉద్యోగాలు కల్పించడం, తద్వారా 130 కోట్ల భారతీయులను విజేతలుగా నిలబెట్టేందుకు ప్రభుత్వ చర్య ఉపకరిస్తుంది' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కార్పొరేట్స్‌కు పన్ను బొనంజాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన కొద్ది గంటలకే మోదీ ఈ ట్వీట్ చేశారు. వృద్ధి, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు దేశీయ కంపెనీలకు కార్పొరేట్ పన్ను తరువాయి 2లో..

## దేశీయ కంపెనీలకు కేంద్రం భారీ ఊరట

న్యూఢిల్లీ: ఆర్థిక మందగమనం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దేశీయ కంపెనీలు, నూతన తయారీ రంగ సంస్థలకు కార్పొరేట్ పన్నులు తగ్గించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఆదాయ పన్ను చట్టంలో సవరణలు చేయనున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇవాళ మధ్యాహ్నం జీఎస్టీ మండలి సమావేశమవుతుండగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. గోవాలోని పనాజీలో జరిగిన ఓ మీడియా సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మల మాట్లాడుతూ... మేకిన్ ఇండియాకు ఊతమిచ్చేలా 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి ఆదాయ పన్ను చట్టానికి మరో సవరణ జరగనుంది. దీంతో దేశీయ కంపెనీలు 22 శాతం పన్ను చెల్లించేందుకు అవకాశం కలుగుతుంది. ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి ప్రారంభమయ్యే కొత్త తయారీ రంగ సంస్థలు కూడా 15 శాతం పన్ను చెల్లించేలా అవకాశం దొరకుతుంది. అయితే కొత్త పన్ను చట్టం కింద కంపెనీలకు మినహాయింపులు, ప్రోత్సహకాలు ఉండవు... అని పేర్కొన్నారు. కేంద్రం తాజా నిర్ణయంతో



సర్‌చార్జీలు, సెస్‌తో కలిపి దేశీయ కంపెనీల పన్ను రేటు 25.7 శాతంగా ఉండనుంది. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న మందగమనాన్ని అధిగమించేందుకు పన్ను రేట్లు తగ్గించాలంటూ వస్తున్న డిమాండ్ల నేపథ్యంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు కనిపిస్తోంది.

### మేజర్ పోర్టుల నిర్మాణానికి

# ముమ్మర యత్నాలు



- కార్యాచరణ సిద్ధం
- పశు అభివృద్ధికి బ్రీడింగ్ సెంటర్లు
- సీడ్, ఫీడ్‌ల్లో నాణ్యత పాటించాలి
- పశుసంవర్థక, మత్స్య శాఖలపై సీఎం జగన్ సమీక్ష

అమరావతి : రాష్ట్రంలో మూడు మేజర్ పోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మచిలీపట్నాన్ని మేజర్ పోర్టుగా తరువాయి 2లో..

## పాక్ ఎప్పుడూ తక్కువగానే అంచనా వేసింది'

ముంబై: భారతదేశ నాయకత్వాన్ని పాకిస్థాన్ ఎప్పుడూ తక్కువగానే అంచనా వేసిందని, బాలాకోట్ దాడుల విషయంలోనూ పాక్ ఇలాగే ఆలోచించిందని వైమానిక దళాతిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ బీరేందర్ సింగ్ ధనోవా అన్నారు. ఈనెల చివర్లో పదవీ విరమణ చేయనున్న ధనోవా శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, భారతదేశ న్యాయకత్వాన్ని పాక్ ప్రతిసారి తక్కువగానే అంచనా వేస్తూ వచ్చిందని చెప్పారు. 1965 యుద్ధంలో లాల్ బహదూర్ శాస్త్రిని కూడా తక్కువగా అంచనా వేసిందని, అయితే అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఆయన లాహోర్ వరకూ వెళ్లారని అన్నారు. కార్గిల్ ఘర్షణల విషయంలోనూ తిరిగి పాక్ ఇదే విధమైన ఆశ్చర్యానికి లోనైందన్నారు. మన బలగాలన్నీ విజృంభించి, బోఫోర్స్ గన్‌లతో వారి బలగాలను తరిమిగొడతాయని పాక్ ఊహించలేదన్నారు. 'ఇప్పుడు కూడా, పుల్వామా (ఉగ్రదాడి) జరిగింది. ఈసారి తరువాయి 2లో..

## శాస్త్రవేత్తల సేవలు నిరుపమానం

- దేశ రక్షణలో వీరి పాత్ర కీలకం
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



గ్వాలియర్: శాస్త్రవేత్తలు దేశానికి అందిస్తున్నసేవలు నిరుపమానమని, ఎవరికీ తీసిపోవని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శ్లాఘించారు. అయితే వారి సేవలకు తగిన గుర్తింపు రావడం లేదన్నారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (డీఆర్‌డీఈ)లో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో శాస్త్రవేత్తలను ఉద్దేశించి రాజ్‌నాథ్ మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కంట్రిబ్యూషన్ ఏమిటో ప్రజలకు తెలియడం లేదని, దీంతో సైంటిస్టులు తమ సేవలకు తరువాయి 2లో..

# దసరా, దీపావళికి ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్: దసరా, దీపావళి దృష్ట్యా రద్దీకి అనుగుణంగా పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్ రాకేష్ తెలిపారు. హైదరాబాద్‌కొచువెలి (07115/07116) రైలు అక్టోబర్ 5, 12, 19, 26 తేదీల్లో రాత్రి 9కి నాంపల్లిలో బయలుదేరి 2వ రోజు ఉదయం 3.20కి కొచువెలి చేరుకుంటుంది. తిరిగి అక్టోబర్ 7, 14, 21, 28ల్లో ఉదయం 7.45కి కొచువెలిలో బయలుదేరి మరుసటి మధ్యాహ్నం 2 గంటలకు నాంపల్లి చేరుకుంటుంది.

హైదరాబాద్- ఎర్నాకులం (071 17/07118) రైలు అక్టోబర్ 2, 9, 16, 23, 30 తేదీల్లో మధ్యాహ్నం 12.50కి బయలుదేరి మరుసటి సాయంత్రం 5.30కి ఎర్నాకులం చేరుకుంటుంది. తిరిగి అక్టోబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో రాత్రి 9.30కి బయలుదేరి మరుసటి రాత్రి 10.55కి నాంపల్లి చేరుకుంటుంది. కాచి గూడశ్రీకాకుళం (07148/07147) రైలు అక్టోబర్ 6, 13, 20, 27, నవంబర్ 3, 10, 17, 24, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో సాయం త్రం 6.45కి బయలుదేరి మరుసటి ఉదయం 8.55కి శ్రీకాకుళం చేరుకుంటుంది. తిరిగి అక్టోబర్ 7, 14, 21, 28, నవంబర్ 4, 11, 18, 25, డిసెంబర్ 2, 9, 16, 23, 30ల్లో సాయంత్రం తరువాయి 2లో..

## గోదావరి దుర్ఘటన.. బోటు యజమాని అరెస్ట్

రాజమహేంద్రవరం: గోదావరిలో బోటు దుర్ఘటన అంశంలో బోటు యజమానిని పోలీసులు అరెస్ట్ చేశారు. రాయల్ వశిష్ట పున్నమి పర్యాటక బోటు యజమాని కోడిగుడ్ల వెంకటరమణను పోలీసులు అరెస్ట్ చేసి మీడియా ముందు ప్రవేశ పెట్టారు . ప్రభావతి, అచ్యుతామణి అనే మహిళల పేరుతో బోటు రిజి స్టేషన్ చేసినట్లు గుర్తించిన పోలీసులు.. వారిని కూడా అరెస్టు చేశారు. రంపచోడవరం ఏఎస్పీ వకుల్ జిందాల్ వెంకటరమణను మాత్రమే మీడియా ముందు ప్రవేశ పెట్టారు. నిందితుల పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఏఎస్పీ చెప్పారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని ఏఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు .




## బోటును తీసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నాం

### మంత్రి కన్నబాబు



అమరావతి: బోటును అనుమతించాలని మంత్రి అవంతి శ్రీనివాస్ ఎలాంటి ఒత్తిడి చేయలేదని మంత్రి కన్నబాబు అన్నారు. పోలీసులు తనిఖీ చేసిన తర్వాత బోటును ఆపివేయాల్సిందన్నారు. ప్రమాద సమయంలో బోటులో 77 మంది ఉన్నారని, ఇప్పటివరకు 35 మృతదేహాలు గుర్తించామని తెలిపారు. మరో 16 మంది ఆచూకీ తెలియాల్సిందన్నారు.

బోటు ప్రమాదంపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించామని, బోటును బయటకు తీసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కన్నబాబు పేర్కొన్నారు.

## అవినీతి రహిత టెండర్లతో రోడ్లు నిర్మిస్తాం

- మండల కేంద్రాలతో అనుసంధానం
- ఏపీ రోడ్లు, భవనాల మంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : జిల్లా, మండల కేంద్రాలను అనుసంధానం చేస్తూ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల మంత్రి ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. రాష్ట్రంలో 400 వందల వంతెనల నిర్మాణానికి టెండర్లను పిలిచామని, అవినీతి రహితంగా టెండర్లతో రోడ్లు నిర్మిస్తామని అన్నారు. అలాగే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.329కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. రూ. 6500కోట్లతో ఎన్డీబీ ప్రాజెక్ట్ పనులు కొనసాగుతాయని, రూ. 10 కోట్లు దిగువ ఉన్న పనులకు ఎలాంటి అభ్యంతరాలు లేవని అన్నారు. సీలేరు, భద్రాచలం, అరకు, రాజమండ్రిలో నిర్మాణంలో ఉన్న రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

## బాక్సైట్ తవ్వకాలను రద్దు చేసినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

### వైఎస్సార్‌సీపీ పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాఖపట్నం: బాక్సైట్ తవ్వకాల లీజు రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని వైఎస్సార్‌సీపీ పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. గిరిజనులందరి తరపున తాము సీఎంకు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. తవ్వకాల ద్వారా వచ్చే కోట్ల రూపాయిల ఆదాయంపైనే గత ప్రభుత్వం దృష్టి పెట్టిందని విమర్శించారు. బాక్సైట్ తవ్వకాలను నిషేధిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు జీఓ నెంబర్ 97 తీసుకువచ్చి బాక్సైట్ తవ్వకాలకు అనుమతిచ్చారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శుక్రవారం విశాఖపట్నంలో మీడియా తరువాయి 2లో..

# వైసీపీ ఫ్లెక్సీలు ధ్వంసం చేయటం హేయమైన చర్య



కొయ్యూరు : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణ ఏర్పాటు చేసిన వైసీపీ ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న వైసీపీ నేతలు, జల్లి బాబులు, జల్లి సుధాకర్ విలేకర్లతో మాట్లాడ తీసుతూ వైసీపీ ఎదుగుదలను, జగన్ పాలనను ఓర్వలేని ప్రత్యర్ధి పార్టీల వారు ఇటు వంటి దిగజారుడు పనులకు పాల్పడుతున్నారన్నారు. నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని చౌడువాడ యువకునికి తీవ్ర గాయాలు



చోడవరం : వెంకన్నపాలెం-అనకాపల్లి ప్రధాన రహదారి ముద్దుర్తి జంక్షన్ సమీపం లోని శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో కె.కోటపాడు మండ లం చౌడువాడ గ్రామానికి చెం దిన మహేష్ అనే యువకు నికి తీవ్ర గాయా లయ్యాయి. ప్రమాద ఘటన తెలుసుకున్న చోడవరం ఎస్.ఐ, టి.దివ్య సిబ్బందితో కలసి ఘటనా స్థలికి చేరుకుని క్షత గాత్రుడుని హుటాహుటిన అనకాపల్లి ఎన్.టి.ఆర్ ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాదంలో గాయపడ్డ మహేష్ గత కొంత కాలంగా మధ్యానికి బానిసై వెంకన్నపాలెం పరిసర ప్రాంతాలలో తిరుగు తుంటాడని స్థానికులు పేర్కొంటున్నారు.

# జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధులు దూరం

## వేములపూడి పిహెచ్‌సి వైద్యాధికారి సుజాత



నర్సీపట్నం : వేములపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి కళాసి కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా డెంగీ జ్వరాలు రాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా ఆ పరిసరాల్లో చూసుకోవాలని ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని వారానికి ఒక్కసారి డ్రై డే పార్టీ పాటించాలని సూచించారు

# జర్నలిస్టుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం

- వి.జె.ఎఫ్.కు లిఫ్టు మంజూరుకు చర్యలు
- యం.పి. విజయసాయిరెడ్డికి సత్కారం



విశాఖపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఢిల్లీలో ఎ.పి. ప్రభుత్వ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం ఇక్కడ ప్రభుత్వ అతిథి గృహములో వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు విజయ సాయిరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని పలు అంశాలను ఆయన వద్ద ప్రస్తావించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఉగాది నాటికి మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దీనితో పాటు ఉప సంపాదకులకి అదనంగా అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. తదుపరి వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్, సీతమ్మధార వినోదవేదికకు లిఫ్టు మంజూరు చేసేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని, త్వరలోనే ఆ సమస్య పరిష్కారమవుతుందన్నారు. దశలవారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని విజయసాయిరెడ్డి హామి ఇచ్చారు. తదుపరి విజయసాయిరెడ్డిని గంట్ల శ్రీనుబాబు సాదరంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.జె.ఎఫ్. కార్యవర్గసభ్యులు, వై.యస్.ఆర్. సి.పి. ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్, ఆ పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, పశ్చిమ, ఉత్తర సమన్వయకర్తలు మళ్ల విజయప్రసాద్, కె.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుళాయి అక్రమ కనెక్షన్ల తొలగింపు

రోలుగుంట : మండలంలో నిండుగొండ గ్రామంలో అక్రమ కుళాయి కనెక్షన్లను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి చిరంజీవి గ్రామంలోని కొన్ని అనుమతులు లేకుండా వేసిన కనెక్షన్లను తొలగించారు. గ్రామంలో కొంత మంది వీధి కుళాయిల నుంచి నీటిని పైపుల ద్వారా సేకరిస్తుండటంతో ఈవోపిఆర్‌డి మల్లికార్జునరావుకు సమాచారం అందింది. దీంతో వెంటనే వాటిని తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించడంతో కనెక్షన్లను తొలగించారు.

# ఆశీలు వసూళ్ల పేరిట చిల్లర వర్తకులను దోచుకుంటున్నారు



విశాఖపట్నం : ఆసీలు వసూళ్ల పేరు మీద చిల్లర వర్తకులను దోచుకుంటున్న వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని, చిల్లరవర్తకులు ఆదుకోవాలని సిఐటియు నాయకుడు ఎం సుబ్బారావు డిమాండ్ చేశారు. శుక్రవారం పూర్ణా మార్కెట్ మెయిన్ రోడ్డు వద్ద సిటు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్లో జివిఎంసి వారు నిర్ణయించిన ఆశీలు రేటుకంటే నాలుగు ఐదు రెట్లు వసూలు చేసి చిల్లర వర్తకులను అడ్డంగా దోచుకుంటున్నారనారు. పండగ సీజన్లో ఆశీలు వసూలు చేసేవారు వారికి నచ్చిన విధంగా రూ. 50-100కు పైగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విచ్చల విడిగా చిల్లర వర్తకులను దోచుకుంటూ జీవిఎంసీ నియమ నిబంధనలు ఉల్లంఘించినా కూడా పట్టించుకునే నాధుడు లేడని వెల్లడించారు. జివిఎంసి నిబంధనల ప్రకారం చదరపు అడుగుకు ఐదు రూపాయలు ఆశీలు వసూలు చేయాలని తోపుడు బండి వర్తకుల నుండి పండుగ సీజన్లో ఒక్కొక్క తోపుడు బండికి వెయ్యిరూపాయల నుండి పదిహేనొందల వరకు దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారని, ఇటువంటి దందాలను అరికట్టకపోతే ఆందోళన తీవ్ర తరం చేస్తామని అరికట్టకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిల్లర వర్తకులు చంద్రశేఖర్, గోవింద్రావ్, కృష్ణ, సూరి అప్పారావు, దుర్గారావు, లక్ష్మీ, కనకమ్మ, కనకరాజు, ఈశ్వర్, అప్పలనర్స, బుల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.



*గ్రేటర్ విశాఖ 27వ వార్డులో అంగన్వాడీ యూనిట్ 11 ఆధ్వర్యంలో పౌష్టికాహార మహోత్సానికి ముఖ్య అతిథిగావార్డు మాజీ కార్పొరేటర్, సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్ వానపల్లి రవికుమార్, మంగా జివియంసి విసిడి ఇందు , అంగన్వాడీ, సిడిపిఓ శారదా, సూపర్వైజర్ సరితా, పిల్లలు, తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు..*

# మధ్యప్రదేశ్ పర్యాటక ప్రేమికులకు స్వర్గధామం

విశాఖపట్నం : టూరిజం డిప్యూటీ డైరెక్టర్ దీపికారాయ్ చౌదరి విశాఖ వాసు లకు మధ్యప్రదేశ్ పర్యాటక బోర్డు ఆహ్వానం పలుకుతుందని ఆ రాష్ట్ర టూరిజం డిప్యూటీ డైరెక్టర్ దీపికారాయ్ చౌదరి తెలిపారు. మధ్యప్రదేశ్ పర్యాటక ప్రేమికుల స్వర్గధామమని చెప్పారు. శుక్రవారం గేట్ వే హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మధ్యప్రదేశ్లో ఉన్న పర్యాటక ప్రదేశాలను వివరించే నిమిత్తం తమ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలను తెలుసుకోవడానికి ఇది ప్రారంభ వేదిక కానుందని పేర్కొన్నారు. రాష్ట్రం 526 పులులతో పులుల రాష్ట్రంగా ప్రసిద్ధి చెందిందన్నారు. పులుల సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. మధ్యప్రదేశ్‌లో రెండు జ్యోతిర్లింగాలు ఉన్నాయని అవి ఒకటి ఓంకారేశ్వరం, రెండు మహాకాళేశ్వరం అన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల వారు ఈ ప్రాంతాలను సందర్శిస్తున్నారని పేర్కొన్నారు.

దేశంలోని ట్రావెల్ ఏజెంట్లను, ట్రావెల్ ఆపరేటర్లును ఆకర్షించడానికి, అధిక సంఖ్యలో పర్యాటకులు మధ్యప్రదేశ్ రావడానికి ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

# ఆరోగ్య సూత్రాలు పాటించాలి



కోటవురట్ల : ప్రతీ ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని కోటవురట్ల పిహెచ్‌సి డాక్టర్ ఉమాదేవి సూచించారు. శుక్రవారం లింగాపురం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 52 మంది వైద్య సేవలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో దోమల మందు పిచికారీ

రోలుగుంట : గ్రామాల్లో దోమల ఉధృతి లేకుండా చేసేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది దోమల మందు పిచికారీ చర్యలు చేపడుతున్నారు. ప్రధానంగా మాకవరపాలెం మండలం బూరుగుపాలెం పిహెచ్‌సి పరిధిలోని రోలుగుంట మండలానికి చెందిన జె.నాయుడుపాలెం, గుండుబాడు శివారు బలిజిపాలెం, కసిరెడ్డిపాలెం, గుర్రాలపాలెం తదితర గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది పిచికారీ పనులు చేపట్టారు. ఇళ్ల వద్ద నీళ్ల కుండీలు, ఇతర మట్టి పాత్రలు పరిశీలించి నిల్వ నీటిని తొలగించారు. హోటళ్ల వద్ద రుబ్బురోళ్లు, నీళ్ల కుండీలను ఆయా యాజమానులతో శుభ్రం చేయించి పరిసరాల్లో దోమల మందును పిచికారీ చేయించారు.

## జోగుంపేటలో చెత్త తొలగింపు

గొలుగొండ : ఎన్నోఏళ్లుగా జోగుంపేట ప్రధాన కూడల్లో పేరుకు పోయిన చెత్తను తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ప్రధాన కేంద్రంలో ఉన్న కాలువల్లో చాలా ఏళ్ల నుండి చెత్త విపరీతంగా పెరిగిపోయింది. దీని వలన కాలువల్లో ప్రవహించే మురుగునీరు రోడ్డుపై ప్రవహించడం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

మొదటి పేజీ తరువాయి

# మేజర్ పోర్టుల నిర్మాణానికి ముమ్మర యత్నాలు

తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పశుసంవర్థక, మత్స్య శాఖలపై సీఎం జగన్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా మంచినీళ్లపేట సహా రాష్ట్రంలో గుర్తించిన ప్రాంతాల్లో జెట్టీల నిర్మాణాలపై సీఎం అధికారులతో చర్చించారు. వీటి నిర్మాణాలను ప్రణాళికా బద్ధంగా పూర్తిచేయడానికి కార్యాచరణ సిద్ధంచేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో దాదాపు 12 జెట్టీల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

గుజరాత్‌లో 25వేల తెలుగు మత్స్యకార కుటుంబాలు ఉన్నాయని, వారంతా ఉపాధి లేక వలస వెళ్లారన్న విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. వేటకు అవసరమైన సదుపాయాలు కల్పించడం ద్వారా వారిని తిరిగి రాష్ట్రానికి రప్పించే అవకాశాలు ఉంటాయని అధికారులు పేర్కొనడంతో.. ఆ దిశగా అడుగులు వేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. అవినీతికి ఆస్కారం లేకుండా.. పనుల్లో పారదర్శకత ఉండేలా చూసుకోవాలని సూచించారు.

సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి పశుసంవర్థక, మత్స్యశాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమీక్ష సమావేశంలో భాగంగా సీఎం జగన్ మాట్లాడుతూ....' చేపలు, రొయ్యలు పెంచుతున్న ప్రాంతాల్లో ల్యాబ్, రైతులకు అవగాహన కల్పించడానికి వర్క్‌షాపుల ఏర్పాటు జనవరి నాటికి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. సీడ్, ఫీడ్‌ల్లో కచ్చితంగా నాణ్యత ఉండాలి. ఎక్కడా కూడా కల్తీ ఉండకూడదు. కల్తీ చేసే వారిపై ఉక్కుపాదం మోపండి. ఆక్వా ప్రాంతాల్లోని గ్రామ సచివాలయాల్లో సంబంధిత రంగానికి చెందిన వారిని ఉద్యోగులుగా తీసుకున్నారు. వారికి సరైన శిక్షణ ఇచ్చి, రైతులకు మంచి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని పేర్కొన్నారు.

**ఖాళీల భర్తీకి జనవరి నెలను వాడుకోండి..**

'తూర్పు గోదావరి జిల్లాలో హేచరీ జోన్‌గా ప్రకటించిన ప్రాంతంలో ఫార్మా కంపెనీలకు గతంలో అనుమతి ఇచ్చారు. దీనివల్ల కాలుష్యం అంతా సముద్రంలోకి వెళ్తుంది. ఇదే ప్రాంతంగుండా నేను పాదయాత్ర చేశాను. ఒక ప్రాంతాన్ని పలానా జోన్‌గా ప్రకటించిన తర్వాత అక్కడ వేరే పరిశ్రమలకు అనుమతి ఇవ్వడం, కలుషితం చేయడం కరెక్టు కాదు. ఈ అంశంపై పూర్తిగా అధ్యయనం చేసి... ఒక విధానాన్ని రూపొందించండి అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆక్వా పంట చేతికి వచ్చే సరికి రేటు పడిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి..ఇది మనకు పెద్ద సవాలు.. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.. ఈ విషయంపై కూడా అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలి' అని సూచించారు.

రైతుల ప్రయోజనాలను రక్షించాల్సిన బాధ్యత మనదే. ఎంత కష్టపడినా గిట్టుబాటు కావడంలేదని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్న పరిస్థితులు ఉన్నాయి. ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు, సహకారం తీసుకోండి. వారి బ్రాండును వినియోగించుకునేలా ప్రణాళికలు తీసుకురండి. మేనేజ్‌మెంట్‌లో ప్రతిభావంతుల సహకారం తీసుకోండి. దీనివల్ల మార్కెటింగ్ సదుపాయాలు పెరుగుతాయి. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. జనవరిని రిక్రూట్‌మెంట్ నెలగా చేసుకోండి. ఖాళీల భర్తీకి జనవరి నెలను వాడుకోండి. వెటర్నరీ ఆస్పత్రులు, క్లినికులల్లో సదుపాయాలను కల్పించాలి. ఇందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను బాగా వినియోగించుకోండి' అని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**పశువులకూ హెల్త్ కార్డులు..**

సీఎం జగన్ మాట్లాడుతూ... పశువులకు కూడా హెల్త్ కార్డులు జారీ చేయాల్సిన ఆవశ్యకవత ఉందన్నారు. దీనివల్ల క్రమం తప్పకుండా వ్యాక్సిన్లు ఇచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. 'పశువుల పెంపకంలో సంప్రదాయ పద్ధతులకు పెద్దపీట వేయాలి. ఏ కార్యక్రమం చేపట్టినా వాలంటీర్లను భాగస్వామ్యం చేయాలి. పశువుల మందుల కొనుగోలులో ప్రపంచస్థాయి ప్రమాణాలు పాటించాలి. ఏపీకార్ల్‌కు నేరుగా నీటిని తెప్పించుకునేలా నీటిపారుదల శాఖతో మాట్లాడాలి. దీనివల్ల పరిశోధనలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది అని పేర్కొన్నారు. ఏపీ కార్ల్‌ను లక్ష్యాలకు అనుగుణంగా నడపాలని ఆదేశించారు. అదే విధంగా....పులివెందులలో ముర్రా గేదెలు, పుంగనూరు జాతి ఆవుల అభివృద్ధికోసం బ్రీడింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కరువు పీడిత ప్రాంతాల్లో పశువులకు ఆహార సమస్య లేకుండా చేయడానికి స్థిరమైన, శాశ్వతమైన విధానాలు తీసుకురావాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. దాణా కొరత రాకుండా ఉత్తమ విధానాలు అనుసరించాలని సూచించారు. వచ్చే ఏడాది నుంచి పశువుల వైద్యంకోసం 102 వాహనాలు తీసుకురావడానికి ప్రణాళిక సిద్ధంచేయాలన్నారు.

## కార్పొరేట్ పన్ను తగ్గింపు నిర్ణయం చరిత్రాత్మకం

22 శాతానికి తగ్గించామని, నూతన తయారీ రంగ సంస్థలు 15 శాతం పన్ను చెల్లించే అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

## శాస్త్రవేత్తల సేవలు నిరుపమానం

తగిన గుర్తింపు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి సైన్యం, నావికాళళం, వైమానిక దళం అందిస్తున్న సేవలకు శాస్త్రవేత్తల సేవలు ఏమాత్రం తీసిపోవని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 'మీరు దేశానికి ఎంతో గొప్ప సేవలు అందిస్తున్నారు. దేశ పరిరక్షణలో త్రివిధ దళాలు కీలక పాత్ర పోషిస్తుండగా, శాస్త్రవేత్తల పాత్ర కూడా అందుకు ఏమాత్రం తక్కువ కాదు. నిజానికి శాస్త్రవేత్తల కృషి చాలా పెద్దది' అని సింగ్ ప్రశంసించారు. శాస్త్రవేత్తలకు కీలక అవార్డులు ఇవ్వడంతో పాటు దేశ భవిష్యత్తుకు కీలకమైన యువ శాస్త్రవేత్తలను కూడా సముచిత రీతిలో గౌరవించుకోవాల్సి ఉందని అన్నారు. భవిష్యత్తులో ఏటేటా శాస్త్రవేత్తలు ఎన్నో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేసి, వృత్తిలో సమున్నత శిఖరాలను అధిరోహిస్తారనే నమ్మకం తనకు ఉందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

## పాక్ ఎప్పుడూ తక్కువగానే అంచనా వేసింది'

సైతం వారి (పాక్) అంచనాలు తప్పాయి. మన రాజకీయ నాయకత్వం ఎదురుదాడి (బాలాకోట్)కి అనుమతించదని వారు అనుకున్నారు. మన వాయుసేనకు తమ శక్తిసామర్థ్యాలేమిటో బాగా తెలుసు. అయితే వాయుసేనను భారత నాయకత్వం అనుమతించదనే పాక్ అనుకుంది' అని ధనోవా అన్నారు. గత ఫిబ్రవరిలో పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఉగ్రశిబిరాలపై భారత్ వాయుదాడులు జరిపింది. పాక్ ఉగ్రశిబిరాలపై పలు యుద్ధవిమానాలతో బాంబుల వర్షం కురిపించింది.

## దసరా, దీపావళికి ప్రత్యేక రైళ్లు

5.15కి బయలుదేరి మరుసటి ఉదయం 6.30కి కాచిగూడ చేరుకుంటుంది.

***కాకినాడ-కర్నూలు మధ్య 54 రైళ్లు***

కాకినాడ టౌన్, కర్నూలు మధ్య అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు 54 ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. వారానికి రెండు రోజులు నడిపే ఈ రైళ్లు కాకినాడలో రాత్రి 6.50కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.10కి కర్నూలు చేరుకుంటాయి. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి సాయంత్రం 4 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.30కి కాకినాడ చేరుకుంటుంది. ఈ రైళ్లలో ఏసీ త్రీటైర్, స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయి.

***కాకినాడ-రాయచూర్ మధ్య 78 రైళ్లు***

కాకినాడ-రాయచూర్ మధ్య అక్టోబర్ 2 నుంచి డిసెంబర్ 29 వరకు 78 ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. వారానికి మూడు రోజులు నడిపే ఈ రైళ్లు కాకినాడ టౌన్‌లో మధ్యాహ్నం 2.25కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.30కి రాయచూర్ చేరుకుంటాయి. తిరుగు ప్రయాణంలో రాయచూర్ నుంచి మధ్యాహ్నం 2.05కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.30కి కాకినాడ టౌన్‌కు చేరుకుంటాయి. ఈ రైళ్లలో ఏసీ త్రీటైర్, స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయి.

## బాక్సైట్ తవ్వకాలను రద్దు చేసినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

సమావేశంలో మాట్లాడుతూ.. 'ఎన్నికల ముందు బాక్సైట్ తవ్వకాల లీజును రద్దు చేస్తానని చెప్పిన వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. మూడు నెలలలోనే మాట నిలబెట్టుకున్నారు. వైఎస్ జగన్ నిర్ణయాన్ని చాలా మంది హేళన చేశారు. బాక్సైట్ తవ్వకాలు జరిపితే కోట్ల రూపాయిల ఆదాయం ప్రభుత్వానికి వస్తుందంటున్నారు.

కానీ బాక్సైట్ తవ్వకాలతో వచ్చే ఆదాయం కన్నా గిరిజనుల జీవితాలే ముఖ్యమనుకున్నారు. బాక్సైట్ తవ్వకాల లీజు రద్దు చేయడం వల్ల గిరిజనులంతా జీవితాంతం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటాం.' అని అన్నారు.

# ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు.. విచారణ చేపట్టిన జాతీయ కమిషన్

అమరావతి : తెలుగు దేశం నాయకులు తాడికొండ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే శ్రీదేవిని కులం పేరుతో దూషించిన ఘటనపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ చేపట్టింది. శుక్రవారం అనంతవరంలో చేపట్టిన బహిరంగ విచారణకు ఎమ్మెల్యే శ్రీదేవి, గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు రాములు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే శ్రీదేవి గణేష్ చతుర్థి వేడుకల్లో పాల్గొంటే వినాయకుడు మైలపడతాడు అంటూ టీడీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

టీడీపీ నేతల మాటలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఎమ్మెల్యే శ్రీదేవి జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేశారు.

## సూక్ష్మ చిన్న మధ్యతరహా పారిశ్రామిక వేత్తల సదస్సులో మణి భూషణ్



విశాఖపట్నం: నగరానికి చెందిన డిజిటల్ వీడియో సంస్థ అధినేత మరియు ఫిల్మ్ డైరెక్టర్ రేగడి మణి భూషణ్ కుమార్, స్థానిక విశాఖపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ఎంఎస్ఎంఇ నిర్వహించిన ఒక రోజు అవగాహన సదస్సు హాజరైనారు. ఈ సదస్సులో క్రెడిట్ లింక్డ్ క్యాపిటల్ సబ్సిడీ స్కీమ్‌పై , వక్తలు మరియు జిల్లా అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, సిడ్బీ, ఎస్సీ, ఎస్టీ సూక్ష్మ మరియు చిన్న మధ్యతరహా పారిశ్రామిక వేత్తలకు నూతన యూనిట్ స్థాపన కావాల్సిన రుణాలు గురించి వాటిని సబ్సిడీ ద్వారా తీర్చే విధానాల గురించి, పూర్తి సమాచారాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ మణి భూషణ్ గారు మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు వలన ప్రజల్లో ఎంఎస్ఎంఇపై చైతన్య వస్తుందని, వారు ప్రభుత్వం కల్పిస్తున్న రాయతిలను ,సబ్సిడీలను ఉపయోగించి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఉపయోగపడు తోందని, కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. మరింత సమాచారానికి ఆటో నగర్‌లో గల డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్, ఎంఎస్ఎంఇ సలహాలు తీసుకోవాలని యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

### యువత చదువు, పరిజ్ఞానం

# సమాజానికి ఉపయోగపడేదిగా ఉండాలి

### న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ దామోదర్‌రావు



చోడవరం: యువత చదువు ద్వారా పెంపొందించుకున్న పరిజ్ఞానం వారి వ్యక్తిగత అభివృద్ధి, ఉన్నతికే కాకుండా సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేదిగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.దామోదర్‌రావు అన్నారు. పట్టణంలోని కొత్తూరు జంక్షన్ సమీపంలోని రాంబాబు కళ్యాణ మండపంలో గల వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులలోను ధర్మం వైపు నిలబడటం ద్వారా న్యాయాన్ని కాపాడటంతోపాటు మంచి సమాజాన్ని తయారు చేసిన వారిమవుతామన్నారు. దీనికోసం విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు మంచి లక్ష్యాలు ఏర్పరచుకుని, వాటిని సాధించుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. పెద్దలను గౌరవించడం, ప్రాణాయామం, వ్యాయామం ద్వారా జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవచ్చని, వివేకానందుని స్ఫూర్తితో యువత మంచి బాటలో నడవాలన్నారు. సామాన్య మానవుని ఆలోచనా జ్ఞానంకు లోబడి ఉండేల 1865 నుంచి లార్డ్ మెకాలేచే రూపొందించిన భారతీయ శిక్షా స్మృతి,(ఐ.పి.సి)సెక్షన్‌లు, దేశ, కాల, మాన ప్రకారం, సంస్కృతి సాంప్రదాయాలు ఆధారంగా న్యాయ వ్యవస్థ అమలవుతుందన్నారు. సమాజంలోని వ్యక్తి నడవడికను నియంత్రించేందుకు న్యాయ వ్యవస్థ పనిచేస్తుందని, దానిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం చోడవరం సబ్ జైల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు టి.నాగభూసణం, జె.వీరులక్ష్మి, వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ కిశోర్, వైస్. ప్రిన్సిపాల్ రామారావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/సిఓఎన్/19-20/042**

1. 1.మొదటి టెండర్ లోని ఫస్ట్ పాయింట్..ఎన్ డి (వి) నేవల్ డాక్ యార్డ్ (విశాఖపట్నం) - వేకార్స్ డిపార్ట్మెంట్ యొక్క ఎస్ బి సి ప్రాంగణం వారు ఒక సంవత్సరం కాల వ్యవధి కొరకు డేగా స్పింగ్ బే వద్ద టాయిలెట్ల వాడకం మరియు పరిశుభ్రత కోసం కాంట్రాక్ట్ పద్ధతి లో ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా డిజిటల్‌గా సీల్ చేసిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 68,900/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 05 అక్టోబరు 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**డిజిఎమ్ (ఆర్‌పి)**
**davp 10702/11/0146/1920**



రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎఎంసి/17-18/298**

1. ఎన్ డి (వి) నేవల్ డాక్ యార్డ్ (విశాఖపట్నం) ఎం డి ఎస్ విభాగం , ఎస్ డి డి మరియు ఎన్ డి డి పంప్ హౌస్ యొక్క ప్రధాన నీరు ప్రవహించే పుంపులు (ఎండిపిఎస్) ఏ ఎం సి కొరకు ఒక సంవత్సరం కాల వ్యవధి కోసం 01-ఆటోమేషన్ ప్యానెళ్లు , 03-కంట్రోల్ పన్నేళ్ళు , కాంట్రాక్టు పద్ధతి లో ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 50,400/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 23 సెప్టెంబరు 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 05 అక్టోబరు 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0147/1920**
**డిజిఎమ్ (ఆర్‌పి)**


## చుక్కా వరలక్ష్మికి డాక్టరేట్



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూ తెలుగు విభాగం పరిశోధకురాలు చుక్కా వరలక్ష్మికి వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు వి.సిమ్మన్న, జి.యోహాను బాబుల సంయుక్త పర్యవేక్షణలో జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. వరలక్ష్మి 'పి.లక్ష్మణ రావు రచనలు-పరిశీలన అంశంపై' జరిపిన పరిశోధనకు డాక్టరేట్‌ను అందుకున్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం ఉదయం తన కార్యాలయంలో వరలక్ష్మికి డాక్టరేట్ ఉత్తర్వులను ప్రధానం చేసి అభినందించారు.

## స్వచ్ఛతా పక్షోత్సవాలు జరుపుకున్న ఇగ్నో

- కార్యక్రమాలు 2 అక్టోబర్ వరకు కొనసాగింపు
- ఇగ్నో అధ్యయన కేంద్రాలలో వివిధ కార్యక్రమాల నిర్వహణ




విశాఖపట్నం: భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ అభియాన్ పథకంలో భాగంగా ఈ సంవత్సరం కూడా స్వచ్ఛతా పక్షోత్సవాలు సెప్టెంబర్ 1 నుంచి 15 సెప్టెంబర్ వరకు నిర్వహించినట్లు ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు తెలియజేసారు. అలాగే జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2 వరకూ స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలోని అధ్యయన కేంద్రాలన్నిటిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం అధ్వర్యంలో స్థానిక లాసన్స్ బే బీచ్ పార్క్ రోడ్ లో 19/09/2019 ఉదయం పరిశుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఎం.వి.పి. ఉషోదయ కూడలిలోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం ఆవరణలో పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమంకూడా చేపట్టారు. ఈ సందర్భంగా ఇగ్నో ఉద్యోగుల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. మహాత్మా గాంధీ కి నివాళిగా చేపట్టిన భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమం కేవలం ఒక ప్రచార కార్యక్రమంగా మిగిలి పోకుండా దాన్ని ఒక జీవిత విధానంగా మలుచుకోవాలని, ప్రతి వ్యక్తి తమ తమ దైనందిన కార్యక్రమాలన్నిటిలో పరిశుభ్రతని పాటిస్తూ తమ చుట్టూ ఉన్న సమాజంలో కూడా చైతన్యం తెచ్చే విధంగా నడుచుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, ఏ. లక్ష్మీపతి రావు, సహాయ రిజిస్ట్రారు, ఇతర ఉద్యోగులు పాల్గొని పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టి జయప్రదం చేశారు.

## గాంధీ 150వ జయంతి సందర్భంగా విద్యార్థులకు పోటీలు

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఆధ్వర్యంలో నగరంలోని పాఠశాలల విద్యార్థులకు సెప్టెంబర్ 27, 28 తేదీలలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ బి.నళిని తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలతో పాటు దేశభక్తి గీతాల పోటీని, గాంధీ మ్యూజియం ట్రెజర్ హంట్, గాంధీ చిత్రకళా పోటీని నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 9492187303, 0891-2840317.

## జీవావరణానికి ముప్పుగా మారిన ప్లాస్టిక్ కవర్లూ, ప్లెక్సీ బ్యానర్లను తొలగించండి




భీమునిపట్నం: జీవావరణానికి ముప్పుగా మారిన "ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టండి - పర్యావరణాన్ని పరిరక్షించండి" అని ఐక్యరాజ్యసమితి అని పిలుపునిచ్చినా మార్పు రావడం లేదని ఆంధ్ర విశ్వవిద్యాలయం జువాలజీ విభాగాధిపతి సిహెచ్. మంజులత ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం ఎస్‌వివిపి డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ కవర్లనూ, ప్లెక్సీ బ్యానర్లనూ తరిమికొడదాం అని పర్యావరణ మార్గదర్శి వైశాఖి వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ విజయకుమార్, గ్రీన్ క్లైమేట్ టీమ్ వ్యవస్థాపకులు జె.వి.రత్నంలు సంయుక్తంగా అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ విషతుల్య రసాయనాలను, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలన్నారు. అంతర్జాతీయంగా మానవ తప్పిదాల వల్ల వాతావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలోనికి తీసుకుని మనం పర్యావరణ హితంగా జీవించాలనీ కోరారు.

ఎస్‌వివిపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లారెన్స్ మాట్లాడుతూ మనం నివశిస్తున్న భూగోళం, మనం తాగే నీరూ, పీల్చేగాలీ, తినే ఆహారం, సముద్రాలూ విషతుల్య రసాయనాలతో నిండిపోతున్నాయంటే అదంతా మానవాళి స్వయంకృతాపరాధమే అన్నారు. కావున మనమంతా పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

ఎక్స్‌టింక్షన్ రెబెలియన్ సంస్థ ప్రతినిది శీతల్ మదన్ మాట్లాడుతూ మన వాతావరణాన్ని మనమే చల్లబరచుకోవాలన్నారు. ఇందుకుగాను కర్బన ఉద్గారాలను తగ్గించుకోవాలన్నారు.

శ్రేయా పౌండేషన్ ప్రతినిది పువ్వాడ సుధారాణి మాట్లాడుతూ నాలుగు దేశాలు గ్లోబల్ క్లైమేట్ ఎమర్జెన్సీని ప్రకటించాయన్నారు. ఇటువంటి తరుణంలో మనమంతా అత్యవసర పరిస్థితిని దృష్టిలోనికి తీసుకుని మన నగరం పచ్చదనంతో పరిఢవిల్లేందుకూ, సమస్త జీవావరణం జీవించేందుకూ కృషి చేయాలన్నారు.

పర్యావరణ మార్గదర్శి వైశాఖి కార్యదర్శి జె.రాజేశ్వరి మాట్లాడుతూ మానవాళి తప్పిదాలను సమూలంగా ఆపాలనీ, లేకుంటే సమీప భవిష్యత్తులోనే పెనువిపత్తులను ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ఇందుకుగాను ప్రతి విద్యార్థీ కనీసం సంవత్సరానికి వెయ్యి విత్తన బంతులు చెట్లు లేని కొండల్లో వేయాలనీ, కనీసం వంద మొక్కలు ప్రతి ఏటా నాటి పెంచాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపకులు జె.వి.రత్నం, పర్యావరణ పరిరక్షణ పరిశోధకుడు చంద్రశేఖర్, పర్యావరణ మార్గదర్శి వైశాఖి ప్రతినిధి జి.దేవిప్రసాద్, విద్యార్థులూ పాల్గొని మాట్లాడారు.

## పర్యావరణ స్పృహను పెంపొందించాలి

### ఐఐపిఇ సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించడం ద్వారా కాలుష్యం నియంత్రణ సాధ్యపడుతుందని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ సంచాలకులు ఆచార్యవి.ఎస్.ఆర్.కె ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ కార్యశాల' ఇన్నోవేటివ్ అప్రోచెస్ టు కంబాట్ ఎన్విరాన్‌మెంటల్ పొల్యూషన్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం విశ్వానికి ఎదురైన సమస్య అని అన్నారు. ప్రతీ వ్యక్తి కాలుష్య నియంత్రణలో భాగం కావాల్సిన అవసరం ఉందన్నారు. క్రిష్ణా విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య ఎస్.రామక్రిష్ణా రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఉకరించే సాంకేతికతను అభివృద్ధి చేసే శక్తి యువతకు ఉందన్నారు. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ మానవుడు అరణ్యాలను, హిమాలయాలను సైతం కలుషితం చేస్తున్నారన్నారు. విద్యావంతుల్లో పర్యావరణ స్పృహ లోపించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య వి.శ్రీదేవి మాట్లాడుతూ కాలుష్యంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం, సముద్రాలను నింపేయడం జరుగుతోందన్నారు. విభాగాధిపతి ఆచార్య పి.కింగ్ మాట్లాడుతూ పర్యావరణ హిత సాంకేతికలను అభివృద్ధి చేయడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఆచార్య వి.మీన, ఆచార్య సాంబిరెడ్డి, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు గోవాడ విఘ్నేశ్వరుని అనుపు మహోత్సవం



చోడవరం: జిల్లాలోనే పేరొందిన చోడవరం మండలం గోవాడ గ్రామంలోని విఘ్నేశ్వరస్వామి అనుపు మహోత్సవం నేడు (శనివారం) అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక వాసు తెలిపారు. ఉత్సవం సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులన్నీ విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. అలాగే సాయంత్రం నుంచి నేలవేషాలు, కోళాటాలు, తీన్‌మార్,దేవి నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సంగీత విభావరి, బుర్రకథలు, రోషన్‌లాల్ ఆర్కెస్ట్రా తదితర వినోదకార్యక్రమాలు ప్రేక్షకులను అలరించనున్నాయన్నారు. ఉత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి డాన్స్ బేబీ డాన్స్ పోటీలు, జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో ఈ టీవి ఎక్స్‌ట్రా జబర్దస్త్ కళాకారుల ప్రదర్శన ప్రధాన ఆకర్షనగా నిలవ నున్నాయి. గోవాడ, అంభేరుపురం గ్రామ ప్రజలు, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం, కార్మికుల సహాయసహకారాలతో జరిగే వినాయక అనుపుమహోత్సవం జయప్రధం చేయాలని ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ కోరారు.

# ఆయుష్మాన్ భారత్ కు మిశ్రమ స్పందన



మధురవాడ : మహా విశాఖ ఐదవ వార్డు పరిధి చంద్రంపాలెం గ్రామంలో ఆయుష్మాన్ భారత్ అందరికీ ఆరోగ్యం లో భాగంగా మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ మధు బాబు ఆధ్వర్యంలో సుమారు వంద మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఎల్లప్పుడూ అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆకాంక్షతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మెరుగైన జీవన విధానం వ్యాయామం, యోగ, ఆరోగ్యకరమైన అలవాట్లు పై అవగాహన పెంచుకోవాలని అలాగే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో పి హెచ్ వో బి. రమాదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ వై సత్యనారాయణ, ఏ లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, వైకాపా నాయకులు పిల్ల సూరిబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**విశాఖపట్నంలోని గవర్నమెంట్ సర్క్యూట్ హౌస్ దగ్గర రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, గొడ్డేటీ మహేష్ తదితరులు**

## ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 49 అర్జీలు



విశాఖపట్నం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ కు 49 దరఖాస్తులు వచ్చాయి. ప్రతి నెల మూడవ శుక్రవారం ఉద్యోగుల సమస్యలపై నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జెసి 2 ఎం. వి. సూర్య కళ నిర్వహించారు. దరఖాస్తులు ఎక్కువగా అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల నుండి వచ్చాయని స్పందన పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## భారీ ఆయుధాలతో పెనుముప్పు

అంతరిక్ష విజ్ఞానం, అణుపాటవంలో తమ శక్తియుక్తులను ప్రపంచానికి చాటిన భారత్ ఇప్పుడు తేలికపాటి యుద్ధ విమానాల తయారీలో కూడా తన సత్తా చాటుకున్నది. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్వదేశీ తయారీ తేలికపాటి యుద్ధ విమానం తేజస్‌లో గగన విహారం చేయడం ద్వారా మన శాస్త్ర సాంకేతిక నిపుణుల, రక్షణ దళాల ఆత్మవిశ్వాసాన్ని పెంచారు. నిపుణులు చెబుతున్న ప్రకారం-తేజస్ బహుళ పాత్రలు నిర్వహించే, ఎన్నో కీలక సాంకేతిక యుక్తులు పొందుపరిచిన తేలికపాటి యుద్ధ విమానం. సునిశిత లక్ష్య ఛేదకశక్తి గలదిగా దీన్ని తీర్చిదిద్దారు. శత్రువు దాడికి అందనంత దూరంగా ఉండి, లక్ష్యంపై దాడులు చేయగల సామర్థ్యం గల యుద్ధ విమానంగా చెబుతున్నారు. మొదట నలభై తేజస్ యుద్ధ విమానాలు కోరిన వైమానిక దళం ఇప్పుడు మరో 83 కావాలంటున్నది. ఈ యుద్ధ విమానాలను చేర్చడం వల్ల వైమానిక దళం మరింత శక్తిమంతం అవుతుందని రక్షణరంగ నిపుణులు చెబుతున్నారు. ఈ తేజస్ విమానం వైమానిక దళ ఉపయోగం కోసం రూపొందించినది. నావికాదళం కోసం రూపొందించిన సరికొత్త నమూనా తేజస్ ప్రయోగాత్మకంగా గత శుక్రవారం గోవా దగ్గర విజయవంతంగా విమాన వాహక యుద్ధనౌకపై వాలింది. భూమిపై నుంచి కన్నా యుద్ధ నౌకపై నుంచి ఎగరడానికి, వాలడానికి అతి తక్కువ దూరంతోనే సరిపెట్టుకోవలసి ఉంటుంది. గత ఏడాది నిర్వహించిన ప్రయోగం విఫలమైన నేపథ్యంలో ఈసారి కృషి ఫలించినందుకు హర్షం వ్యక్తమవుతున్నది. అయితే ఇంకా నావికా దళంలో ప్రవేశ పెట్టడానికి అనేక ప్రయోగాలు చేయవలసి ఉంటుంది. 2021 నాటికి ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక యుద్ధ నౌక నిర్మాణం పూర్తి అవుతుంది. ఈ యుద్ధనౌకపై తేజస్ విమానాలను మోహరిస్తారు. భవిష్యత్తులో ఆయుధాలు, రక్షణ విధానాలు పూర్తిగా మార్పునకు లోనుకావచ్చు. హూతీలు ఇరాన్ నుంచి సౌదీ అరేబియా చైనా నుంచి డ్రోన్లను తెచ్చుకొని పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ప్రపంచ మార్కెట్‌లో ఆయుధాలు అమ్మేవారు, కొనే దేశాలూ ముఠాలు ఉంటాయి. భారత్ వర్ధమాన ఆర్థికవ్యవస్థ కనుక తన వనరులను అత్యంత పొదుపుగా, ఉపయోగకరంగా వాడుకోవాలె. 21వ శతాబ్దపు యుద్ధరీతులకు అనుగుణంగా ఆయుధ, రక్షణ వ్యవస్థలను రూపొందించుకోవాలె. ఇందుకు శాస్త్ర సాంకేతిక రంగాలలో సమాయత్తం కావాలె. తేజస్ వంటి తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) నిర్మించుకోవడం మనకున్న పరిస్థితుల్లో గొప్ప విషయమే అయినప్పటికీ, ప్రపంచ దేశాలతో పోటీ పడవలసినప్పుడు ఇంకా వెనుకబడి ఉన్నామనే మాట కూడా వినబడుతున్నది. నేటి తేజస్ యుద్ధ విమానాన్ని మరింత ఆధునీకరించి 2023 నాటికి ఎల్‌సీఏ మార్క్- 2ను రూపొందించే ప్రయత్నాలు సాగుతున్నాయి. తేజస్ విమానాలు నాలుగవతరానికి చెందినవి. కానీ చైనా ఇప్పటికే ఐదవతరం తేలికపాటి యుద్ధ విమానాలను తయారీలో ఉన్నది. వీటిని ఎగుమతి కోసమే తయారు చేస్తున్నది. అంటే భారత్ తేజస్ కన్నా అధునాతన ఎల్‌సీఏలు పాకిస్థాన్‌కు అందే అవకాశాలున్నాయి. మరి భారత్ భారీ ఎత్తున ఎల్‌సీఏలను తయారుచేస్తే, కొన్ని దశాబ్దాల పాటు కాలం చెల్లినవాటితో సరిపెట్టుకోవలసి వస్తుంది. మళ్ళా మన దేశం ఐదవ తరం ఎల్‌సీఏలను తయారుచేసే నాటికి ఇతర దేశాలు ఆరవ తరం దగ్గర ఉంటాయి. అందువల్ల కనీసం యాభై ఏండ్ల ముందు చూపుతో వ్యవహరించాల్సి ఉంటుంది. మన సంస్థలు ఎల్‌సీఏ తయారు చేయడానికి దశాబ్దాలు పట్టింది. మనకున్న వనరులు, కాల పరిమితి దృష్ట్యా నాలుగవ తరం ఎల్‌సీఏలు ఆధునీకరిస్తూ పోతే, ఇక ఐదవతరం విమానాలను పక్కన పెట్టక తప్పదు. అందువల్ల తేజస్‌ను ఆధునీకరించే బదులు ఐదవతరంపై దృష్టి పెట్టడం మంచిదనే వాదన ముందుకు వస్తున్నది. ఎల్‌సీఏ విషయంలోనే కాదు, మొత్తం రక్షణ రంగంలో కొత్త కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవలసిన తరుణమిది. ఆయుధాలు, యుద్ధ రీతులు అతివేగంగా మారుతూ ఉంటాయి. ఇటీవల సౌదీ అరేబియాపై హూతి తిరుగుబాటుదారులు చేసిన డ్రోన్ దాడులు అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా రక్షణ రంగ నిపుణులను ఆలోచింపచేశాయి. ఈ పరిణామం ఎటు దారి తీస్తుందని అంచనాలు వేస్తున్నారు. ఇప్పటి వరకు దేశాలు క్షిపణిదాడులను తిప్పికొట్టే రీతిలో రక్షణ కవచాలను నిర్మించుకున్నాయి. కానీ చిన్నస్థాయి డ్రోన్‌ల గుంపు రాడార్లు పసిగట్టకుండా మిడతల దండులా వచ్చి పడటం ఇటీవలి కాలపు పోకడ. ఒక డజను డ్రోన్ల ధర లక్షన్నర డాలర్లకు మించదు. వీటితో ప్రపంచంలోని అతి పెద్ద శుద్ధి కేంద్రం, సౌదీలోని రెండవ అతి పెద్ద చమురు క్షేత్రం ధ్వంసం అయ్యాయి. హూతీ తిరుగుబాటుదారుల స్థాయి కన్నా చిన్న ముఠా పెద్ద దేశాన్ని దెబ్బకొట్టవచ్చు. ఇప్పటికే సిరియా మొదలుకొని ఆఫ్ఘనిస్థాన్ వరకు డ్రోన్ల వాడకం పెరిగింది. భవిష్యత్తులో దాడులు భారీ ఆయుధాలతో కాకుండా చౌకగా తయారయ్యే చిన్న ఆయుధ వ్యవస్థలతో సాగవచ్చు.

## స్టాపర్ బోర్డులను తొలగించాలి

-సిపిఎం సిపిఐ డిమాండ్




విశాఖపట్నం :మద్దిలపాలెం ఆటోమోటివ్ కూడలి వద్ద నేషనల్ హైవే రహదారిపై స్టాపర్ బోర్డులను పెట్టి రహదారిని మూసివేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండించాయి ఈ మేరకు శుక్రవారం సిపిఐ, సిపిఎం మద్దిలపాలెం సిఐటియు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తక్షణమే ఈ స్టాపర్ బోర్డులను తొలగించాలని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్కెఎస్వి కుమార్ సిపిఐ నగర కార్యవర్గ సభ్యుడు వామనమూర్తిలు డిమాండ్ చేశారు. నిత్యం ఈ ప్రాంతంలో ముప్పై వేల జనాభా తిరుగుతున్నారని, కృష్ణా కాలేజీ విద్యార్థులు, హెచ్ బి కాలనీ భానునగర్, వెంకోజీపాలెం, కేఆర్ కాలనీ, శివాజీపాలెం, ఎంవిపి పిఠాపురం ప్రజలు ఆటోమోటివ్ జంక్షన్ వద్ద రహదారి గుండా నిత్యం ప్రయాణిస్తుంటారని పడుకున్న వెల్లడించారు. ఈ సమస్యపై పోలీసు అధికారులు కలిసిన ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదని ఆగ్రహం వక్తం చేశారు.

## గృహ నిర్మాణాల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలి



శ్రీకాకుళం: జిల్లాలో గృహ నిర్మాణాల లబ్దిదారుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆదేశించారు. గృహ నిర్మాణ సంస్థ ప్రగతిపై జిల్లా కలెక్టర్ శుక్ర వారం సమీక్షించారు. జిల్లాలో గతంలో మంజూరైన గృహాల లబ్ధిదారుల అర్హతలు, పనుల ప్రగతిని వేగవంతంగా పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు పరిశీలన పూర్తి చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసారు. పట్టణ ప్రాంతాల్లో పరిశీలన మరింత జాప్యంపై ప్రశ్నించారు. నిర్మాణ పనుల ప్రగతిలో వేగం కనిపించడం లేదని ఆయన అన్నారు. పోలాకి, జి సిగడాం, ఆమదాలవలస, ఎచ్చెర్ల, భామిని, గార, బూర్జ, ఇచ్ఛాపురం, జలుమూరు, కంచిలి, నరసన్నపేట మండలాల్లో నిర్మాణాల ప్రగతి మరింత దారుణంగా ఉన్నాయని అన్నారు. అతి తక్కువ శాతం పనులు పూర్తి కావడం పట్ల పోలాకి సహాయ ఇంజనీరు పి.మురళీమోహన రావును ప్రశ్నించగా సంతృప్తికర సమాధానం చెప్పకపోవడంతో సమావేశం నుండి బయటకు వెళ్ళవలసినదిగా ఆదేశించారు. సమావేశానికి వచ్చేటపుడు పూర్తి సమాచారంతో రావాలని ఇంజనీర్లను ఆదేశించారు. ప్రగతిపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వహించని ఇంజనీర్లను, సిబ్బందిని సస్పెన్షన్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధిలో జిల్లా వెనుకబడిన సంగతి ప్రతి ఒక్కరికీ తెలుసని పేర్కొంటూ ఉండటానికి ఇళ్ళు ఉంటే చాలు అనుకునే పేద ప్రజానీకం అనేక మంది జిల్లాలో ఉన్నారని అన్నారు. పేద ప్రజానీకానికి ఇళ్ళు నిర్మించడంలో ఆనందాన్ని, సంతోషాన్ని అనుభవించాలని కలెక్టర్ చెప్పారు. త్వరితగతిన ఇళ్ళు నిర్మించి వారిలో ఆనందాన్ని చూడాలనే తపనతో పనిచేయాలని అన్నారు. వర్షం పడితే జీవనం కష్టంగా మారుతున్న అనేక కుటుంబాలు ఉన్నాయని అటువంటి వారికి అండగా ఉండాలని, వారికి ఒక ఇళ్ళు కల్పించాలనే కోరిక కలగాలని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాలకు వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగులు కూడా దరఖాస్తు చేస్తున్నట్లు పరిశీలనలో తెలిస్తుందని, పాతపట్నంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు దరఖాస్తు చేసినట్లు ఆర్టిజీఎస్ లో తేలిందని ఆయన తెలిపారు. ప్రతి మండలంలో గృహ నిర్మాణాలకు సిమెంటు గిడ్డంగి ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్దిదారుల బ్యాంకు ఖాతాలు సరిచూడాలని ఆయన ఆదేశించారు.

గృహ నిర్మాణ సంస్థ పిడి వేణుగోపాల్ మాట్లాడుతూ 32,465 గృహాలు ప్రగతిలో ఉన్నాయన్నారు. 23,632 గృహాలకు బిల్లుల చెల్లింపుకు పంపించడం జరిగిందని చెప్పారు. రూ.86.97 కోట్ల చెల్లింపు పెండింగ్ లో ఉందని ఆయన వివరించారు.

కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాసరావు, టి.రమేష్, కూర్మి నాయుడు, కె. రవి కుమార్, ఏపిటిఐడికో కార్యనిర్వాహక ఇంజనీరు బివి రమణమూర్తి, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయాలి

- విద్యాహక్కు చట్టం-2009 పటిష్టంగా అమలు చేయాలి
- చైర్ పర్సన్ జి. హైమావతి



శ్రీకాకుళం: బాలల హక్కుల పరిరక్షణకు ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధల ప్రకారం పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ జి. హైమావతి తెలిపారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలో గల స్పందన భవనంలో పత్రికా విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బాలికలు ఆత్మహత్య చేసుకున్న ఆముదాలవలస మరియు స్థానికంగా గల వెనుకబడిన బాలికల వసతిగృహాలను సందర్శించడం జరిగిందని ఆమె తెలిపారు. విద్యార్థులను కలుసుకొని వారికి కల్పిస్తున్న మౌళిక వసతుల గూర్చి తెలుసుకున్నామన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మనోవికాసం, మానసిక ఆరోగ్యం బాగుండాలని, అందుకు గాను విద్యార్థలకు చదువుతోపాటు, ఆటలు ఇతర అంశాలలో పాల్గొనేటట్లు చూడాలన్నారు. 6 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు తప్పని సరిగా చదువుకోవాలన్నారు. తద్వారా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించవచ్చని తెలిపారు. పేద విద్యార్థులు చదువుకొనుటకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని, ప్రతి ఒక్కరు వాటిని వినియోగించులకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అమ్మఒడి కార్యక్రమం, పౌష్టికాహార పంపిణి కార్యక్రమాలు విద్యార్థి హాజరు శాతాన్ని పెంచాయని ఆమె తెలిపారు.

ప్రైవేటు విద్యాసంస్థలు మార్కుల సాధనలో విద్యార్థులను తీవ్రవత్తిడికి గురిచేస్తున్నారని తెలిపారు. సమయపాలన పాటించడంలేదని, సెలవు దినములలో పాఠశాలలు తెరుస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖను ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణలో 13 శాఖల పనిచేస్తున్నాయని, వాటిలో ఐ.సి.డి.ఎస్. మరియు విద్యాశాఖలు కీలకమని, ఈ రెండు శాఖలు విద్యాసంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆమె తెలిపారు.

బాలల హక్కులు కాపాడటంలోను, వారిపై లైంగిక దాడులు జరుగకుండా నిరోదించడంలోను తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారు పిల్లలను జాగరూకతతో కాపాడుకోవాలని ఆమె తెలిపారు.

ఈ పత్రికా సమావేశంలో కమిషను మెంబరు పి.వి.వి.ప్రసాదు, ఐ.సి.డి.ఎస్. పి.డి., అనంతలక్ష్మి పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ సమగ్ర ఆరోగ్య బీమా పరిష్కారం

ఇంక్ బ్యాంకస్యూరెన్స్ టై-అప్

విశాఖ సిటీః దేశంలోని 2800 బ్రాంచ్ నెట్‌వర్క్ లో విస్తరించి ఉన్న 40 మిలియన్లకు పైగా బ్యాంక్ కస్టమర్ల ఆరోగ్య బీమా అవసరాలను తీర్చడంలో భాగస్వామ్యం నేషనల్, 20 సెప్టెంబర్ 2019: భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య బీమా సంస్థల్లో ఒకటైన మాక్స్ బుపా, భారత ప్ర భుత్వ యాజమాన్యం లోని ప్రముఖ బ్యాంకులలో ఒకటైన ఇండియన్ బ్యాంక్‌తో బ్యాంకస్యూరెన్స్ కార్పొరేట్ ఏ జెన్సీ ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ ఒప్పందం ప్రకారం, మాక్స్ బుపా 2800 బ్రాంచ్ నెట్‌ర్క్ తో విస్తరించి ఉన్న ఇండియన్ బ్యాంక్ 40 మిలియ న్లకు పైగా వినియోగదారులకు డిజిటల్ టచ్ పాయింట్ల ద్వారా అవసరాలకు త గిన సమగ్ర ఆరోగ్య బీమా పరిష్కారాలను, సేవలను అందిస్తుంది. ఈ ఒప్పందంలో భాగంగా, మాక్స్ బుపా దేశవ్యాప్తంగా వ్యాపించిన బ్యాంక్ విభిన్న ఖాతాదారుల వైవిధ్యభరిత ఆరోగ్య అవసరాలను తీర్చడానికి కస్టమైజ్ చేసిన వివిధ ఉత్పాదనలను అందిస్తోంది. ఇండెమ్నిటీ, స్థిర ప్రయో జన ఉత్పత్తులతో సహా రిటైల్, గ్రూప్ హెల్త్ బీమా ఉత్పత్తులు ఈ ఉత్పాదనల్లో ఉన్నాయి. అంతేగాకుండా, మాక్స్ బుపా ఇండియన్ బ్యాంక్ కస్టమర్ల కోసం, బీమా వ్యవహారాల్లో వారి అనుభూతిని మెరుగుపరచడానికి, వారికి సౌలభ్యంగా ఉండే విధంగా ఆరోగ్య బీమా పరిష్కారాలను పొందటానికి డిజిటల్ పర్యావరణ వ్యవస్థను రూపొందించింది. బ్యాంకు వినియోగదారులందరికీ తిరుగులేని కొనుగోలు అనుభూతిని అందిం చేలా, బ్యాంకు వ్యవస్థలతో అనుసంధానమయ్యేలా తన ప్రొప్రైటరీ డిజిటల్ ప్లాట్‌ఫామ్ మాక్స్ బుపా ఏర్పాటు చేయనుంది. ఈ డిజిటల్ పరిష్కారం ద్వారా వినియోగదారులు తమకు నచ్చిన ఆరోగ్య బీమా ఉత్పత్తిని తక్షణమే కొనుగోలు చేయవచ్చు.

## ఈ నెల 26న అందరికీ విద్య

- ఉపాది పై జరిగె సదస్సును జయప్రదం చేయాలి



అచ్యుతాపురం : నిరుద్యోగాన్ని పెంచే విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 26 న అందరికి విద్య - ఉపాది పై అచ్యుతాపురంలో జరిగె జిల్లా సదస్సులో విద్యార్థులు ,యువకులు పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మనబాల రాజేష్ పిలుపునిచ్చారు . శుక్రవారం ఆయన అచ్యుతాపురంలో పాలిటెక్నిక్ , ఐటిఐ పలు కళాశాలలో విద్యార్థులతో సమావేశాలు ఎర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జి ఓ ప్రకారం సెజ్లో గల పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నారు .ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాద్యక్షులు కూండ్రపు సోమునాయుడు, కార్యదర్శి ఎస్ వి నాయుడు ,నారాయణ తదితరులు పాల్గొన్నారు .

## అన్నవరం దేవస్థానం రిటైర్డ్ ప్రధాన అర్చకులు గాడేపల్లి వెంకట్రావు ఆకస్మిక మృతి



అన్నవరం... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం రిటైర్డ్ ప్రధాన అర్చకులు గాడేపల్లి.వెంకట్రావు శుక్రవారం అకస్మాత్తుగా ఊపిరి అందక పోవడంతో మెరుగైన వైద్యం కోసం108 వాహనములో తుని ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళుతున్న సందర్భంగా మార్గ మధ్యలో ఆయన మృతి చెందారు. ఆయన మృతి పట్ల దేవస్థానం అధికారులు,సిబ్బంది,అర్చకులు, పురోహితులు,గ్రామస్థులు తీవ్ర ద్రిగ్భాంతి చెందారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలు చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కోంపెళ్ల. మూర్తి,కుచిబోట్ల. ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కోటమర్తి.సతీష్, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్,మాజీ పాలక మండలి సభ్యులు కొత్త.కొండబాబు.ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేసారు.

## ఉద్యోగుల స్పందన కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి



శ్రీకాకుళం: ప్రతీ నెల మూడవ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల స్పందన కార్యక్రమాన్ని జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి నిర్వహించారు. పలువురు ఉద్యోగులు, ఒప్పంద ఉద్యోగులు తమ సమస్యలను ఈ కార్యక్రమంలో అందజేసారు. పాలకొండ డివిజను లో ఐ.సి.డి.ఎస్. కార్యాలయాలలో పనిచేసే స్వీపర్లు తమకు ప్రస్తుతం లభిస్తున్న వేతనం పెంచాలని, రూ.1620/- నుండి రూ.4000/- పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన జ.ఒ. అమలు చేయాలని, ప్రతి నెల క్రమంగా తప్పకుండా జీతాలు వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని బి.యల్లమ్మ యితరులు కోరారు. మందస గ్రామానికి బి.మంజుస్వరూప తాను 104 నందు డి.ఇ.ఒ. గా పనిచేసానని, దానినుండి తొలగించారని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఖాళీగా గల పోస్టునందు అవకాశం కల్పించాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న టి.ఎం . అండ్ టి.ఎ. గా పనిచేస్తున్న వారికి గత 8 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, తక్షణం చర్యలు తీసుకోవాలని జె. చంద్రశేఖర్ మరియు ఇతరులు కోరారు. వంశధార భూసేకరణ ప్రోజెక్టులో ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్న తమకు ప్రభుత్వ ఉద్యోగాలకు వయస్సు మీరిపోయిందని, గ్రామ సచివాలయ ఉద్యోగాలలో తమకు 10 శాతం వెయిటేజీ యిప్పించాలని అరసవెల్లి గ్రామానికి చెందిన యం.రవికుమార్ యితరులు కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ట్రూమాకేర్ సెంటర్లలో పనిచేసే 5 రకాల ఉద్యోగులకు ప్రస్తుతం రూ.12,000/- వేతనం ఇస్తున్నారని, పి.ఆర్.సి.-2015 ప్రకారం వేతనాలు రివైజ్ చేసి యిప్పించాలని ఆర్ . ఆదినారాయణ ఇతరులు వినతిపత్రం అందజేసారు. గారమండలం కళింగపట్నం నుండి బి.రామకృష్ణారావు ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న తనపై గల చార్జిషీటు క్లోజ్ చేయాలని కోరారు. సంతబొమ్మాళి మండలం పాతగొలగాం కు చెందిన బి.కృష్ణ తాను రెండు సంవత్సరాలుగా కాంటాక్టు పద్ధతిలో పనిచేస్తున్నానని, గ్రామ సచివాలయ పోస్టు భర్తీలో తనకు వెయిటేజీ కల్పించాలని కోరారు. మార్కెటింగు శాఖలో ఆఫీసు సబార్డనేట్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన కొత్తూరు మండలం, పెనుగంటిపాడు కు చెందిన కె.సన్యాసిరావు జ్రో.8703 ప్రకారం పెన్షను మంజూరు చెయ్యాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పలువురు ఉద్యోగులు హాజరై తమ వినతులను జిల్లా రెవిన్యూ అధికారి కి అందజేసారు.

## ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థినుల అస్వస్థత



మధురవాడ : విలువలతో కూడిన విద్యను అందిస్తారని లక్షలాది రూపాయలు వెచ్చించి ఊరు గాని ఊరు తీసుకొచ్చి ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో చేర్పిస్తే తమ పిల్లల బంగారు భవిష్యత్తు మాటేమో గాని పిల్లల ఆరోగ్యం మాత్రం క్షీణిస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహా విశాఖ నాలుగో వార్డు పరిధి కొమ్మాది లో గల ఓ ప్రైవేట్ కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడియట్ చదువుతున్న సుమారు వందమంది విద్యార్థినులు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థకు గురయ్యారు. మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కి కాలేజీ యాజమాన్యం సమాచారం అందించడంతో విద్యార్థినుల కు ప్రాథమిక చికిత్స అందించారు. గత కొంతకాలంగా విద్యార్థినుల కు మెరుగైన ఆహారం అందించకపోవడం వల్లనే తమ పిల్లలు అస్వస్థకు గురయ్యారని ఇది పూర్తిగా యాజమాన్య లోపమని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఈ వ్యవహారంపై కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ ను వివరణ కోరగా విద్యార్థినులు అస్వస్థతకు గురవడం నిజమేనని కానీ విద్యార్థినుల కు ఎటువంటి ప్రమాదం లేదని సకాలంలో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఇటువంటి కళాశాలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులు డిమాండ్ చేశారు.

## వాలంటీర్లు రైతు భరోసా జాబితాను సిద్ధం చేయాలి



గొలుగొండ : రైతు భరోసాకు వాలంటీర్లు రైతులు జాబితాను సిద్ధం చేయాలని గొలుగొండ మండలం మదుసూధనరావు తెలిపారు. శుక్రవారం పాకలపాడు, పుత్తడిగైరంపేట, లింగంపేట గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిక చేసిన 50 కుటుంబాల్లో వాలంటీర్లు ఎంత మంది రైతులు ఉన్నారు. వారికి ఎంత భూములు ఉన్నాయో వివరాలు సేకరించి ఎఒ కార్యాలయంకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

In the Honourable Court of the XI Addl Dist Judge cum the chairman MACT At Visakhapatnam.
MOP 985/18

Between
P.Rama Rao ...Petitioner
And
D.K.Yadav and Others ...Respondents

NOTICE

To
Respondent No.1
Dhirendra Kumar Yadav
S/o.Rajbali Yadav, age 32 years,
Gauraniyapur, Gaurania,
Ghorasara, Khejuri (Vill)
Ballia (Dist), Uttarpradesh,
Pin-277302, (Driver of the crime vehicle)

Please take notice that the above matter filed by petitioner against you for seeing compansation and the matter stands posted for your appearance. You are here by noticed to appear in the above court in person or through a pleader duly instructed and the matter stnads posted to **30-09-2019 at 10.30 AM** for your appearance in default of your appearance on that day the matter will be heard and determined in your absence basing on the meterial available in the court.

(By order of the Court)

Bagadi Tulasi Das
Advocate
Pedawaltair
Visakhapatnam-17
Mob: 8466857954

Dt 18-09-19

IN THE HONOURABLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.
O.S.No. 559/2019

Between:
Suggu Uma Maheswari ...Plaintiff
And:
M.Dhana Lakshmi & Another ...Defendants
To
D-1: M.DHANA LAKSHMI W/o.M.V.Subba Rao, Hindu, aged about 45 years, D.No.47-7-16, Baghi Vari Veedhi, Dondaparthy, Visakhapatnam-16.
D-2 : M.V.SUBBA RAO S/o.Father's name not known to the plaintiff, Hindu, aged about 48 years, D.No.47-7-16, Baghi Vari Veedhi, Dondaparthy, Visakhapatnam-16.

SUIT SUMMON

Take notice that the above named plaintiff has instituted the above suit against both of you for a sum of **Rs.6,71,200/-** with interest and costs Both of you are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **30-09-2019 at 10-30 A.M** in default of your appearance on that day the suit will be heard and determined in your absence.

ADAPA VENKATESWARA RAO,
Advocate,
D.No.44-45-35.
Narendra Nagar,
Visakhapatnam-16.

Visakhapatnam,
Dt.14-09-2019

# జుత్తాడ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### ఎల్ అండ్.టి, డి.జి.ఎం, విశ్వనాథన్




జుత్తాడ పాఠశాలలో మెడికల్ క్యాంప్ ప్రారంభిస్తున్న ఎల్.అండ్.టి కంపెనీ ప్రతినిధులు

చోడవరం : చోడవరం మండలంలోని జుత్తాడ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు విశాఖపట్నం ఎల్ అండ్.టి, కంపెనీ డి.జి.ఎం, విశ్వనాధ్ అన్నారు. గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, మండల పరిషత్తు ప్రాధమిక పాఠశాలలోని విద్యార్ధినీ, విద్యార్ధులకు శుక్రవారం ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుత్తాడ గ్రామాన్ని దత్తత తీసుకుని ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా వాటర్ ప్లాంట్, ఆరోగ్య కేంద్రం, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం,అంగన్వాడీ కేంద్రం, గ్రామంలోని వీధులలో సోలార్ ఎల్.ఈ.డి లైట్లు ఏర్పాటు పాఠశాలలో డైనింగ్ షెడ్డు, విద్యార్ధులకు బెంచ్‌లు,ఇలా లక్షలాధి రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

త్వరలోనే మరిన్ని పనులు చేపడతామని గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. కాగా వైద్య శిభిరంలో భాగంగా 260 మంది విద్యార్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ అండ్.టి మేనేజర్ జి.శ్రీనివాసరావు, సి.ఎస్.ఆర్, రామ జోగారావు, మాజీ సర్పంచ్ మళ్ళ అప్పల సత్యనారాయణ, స్కూల్ కమిటీ ఛైర్మన్ పీలా గణేష్,చినపుడు, హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు ఓరుగంటి సీతబాబు, ప్రాధమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు గేదెల సన్యాసిరావు,పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్ధుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన ఓటరు జాబితా అంశాలపై అవగాహన కార్యక్రమం




పెద్దాపురం : ఆరోగ్యకరమైన ఓటరు జాబితా తయారు చేయు టకు భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను సూచించినట్లు పెద్దాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. బుధవారం స్థానిక మహారాణి కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు తప్పులులేని ఆరోగ్య కరమైన ఓటరు జాబితాను తయారు చేయు టకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాల్గొని మాట్లాడుతూ 1-1-2001 నాటికి జన్మించిన వ్యక్తులు మరియు భవిష్య ఓటర్ల వివరములు తెలియజేయుట ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.18 సంవత్స రాల నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని తెలిపారు.ఎన్నికల కమిషన్ టెక్నాలజీ పూర్తిగా వినియోగించుకుని ఓటును నమోదు చేసుకునే పద్ధతులను సులభతరం చేసిందని,దీని ప్రకారం మొబైల్ ఫోన్, కంప్యూటర్ ల ద్వారా మనం ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని,అలాగే ఓటు ఉన్నది లేనిది సరి చూసుకునే విధానం కూడా ఆన్లైన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. యన్.వి.యస్.పి.ఇన్ పోర్టలు https://nvsp.in/ ద్వారా సాధారణ సేవా కేంద్రం ద్వారా ఓటరు నమోదు అధికారి ఇటిఆర్వో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఓటర్ల సహాయ కేంద్రానికి వెళ్ళి ఓటును సరి చూసుకోవచ్చని తెలిపారు. వికలాంగులైన ఓటర్లు '1950' హెల్ప్ లైన్ కు ఫోన్ చేయడం ద్వారా తమ వివరాలు సరి చేసుకోగలరని తెలిపారు.ఓటరు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయా లేక ఏవైనా తప్పులు ఉన్నచో సవరించాల్సిన వివరాలు మరియు వారి ఫోన్ నెంబర్లు ఇ.ఆర్వో కార్యాలయంలో ఓటరు సహాయ కేంద్రంలో పైన తెలిపిన పత్రాలతో ఒకదానిని కలిపి సమర్పించాలని తెలిపారు.ప్రతి విద్యార్థులు తమ గ్రామాల్లో ఓటు హక్కుకు సంబంధించిన సమాచారాన్ని తెలిసిన వారందరికీ తెలియ చెప్పే బాధ్యత యువత పై కూడా ఉందని ఆయన కోరారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఈ వివరాలు తెలుసుకునే కార్యక్రమం విజయవంతం చేయమని విద్యార్థులను కోరారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఇ సుగంధ, అధ్యాపకులు సి.హెచ్ ఏసుబాబు, టి.వి.వి సత్యనారాయణ, ఎస్.సూర్య నారాయణ, వి.అచ్చిరెడ్డి, ఎలక్షన్ డి.టి. శ్రీనివాసరావు, నవీన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యంపై తల్లులు శ్రద్ధ చూపాలి

### విశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సీతామహలక్ష్మి



సబ్బవరం : చిన్నారుల ఆరోగ్యంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని విశాఖపట్నం ప్రాజెక్టు డైరెక్టర్ సీతామహలక్ష్మి అన్నారు. మండలంలోని సబ్బవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పెదగొల్లల పాలెం సెక్టార్ ఎరుకు నాయుడుపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లోని జాతీయ పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం అంగన్వాడీ టీచర్లు పౌష్టికాహారం వారోత్సవాల్లో పౌష్టికాహార ఎగ్జిబిషన్, ఫ్రీస్కూల్ ఎగ్జిబిషన్, మిల్లెట్‌లో తయారు చేసిన శిశు సంక్షేమ లోగోస్‌ను తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సీతామహలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన మెరుగైన ఆరోగ్యవంతంగా ఎదుగుతారని అన్నారు. అనంతరం 1000 రోజులు సంరక్షణ ఆవశ్యకత గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం ప్రాజెక్టు ఐసిడి ఎస్ అధికారి ఎల్.కుమారి, పుష్పకుమారి, గ్రేడ్-1 సూపర్‌వైజర్ పైడి తల్లి, సెక్టార్ టీచర్లు, ఏఎన్‌ఎమ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# యానాంలో రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజర్ పర్యటన



యానాం : శుక్రవారం రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజర్ డేనియల్ క్రిస్టఫర్ ఆయన పర్యటనలో భాగంగా యానాం పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ బీచ్ ఇతర పర్యాటక ప్రాంతాలు బోట్ షికార్ తదితర వాటిని సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా ను ఆయన కార్యాలయంలో కలిసి యానాం రైల్వే కౌంటర్, పర్యాటక ప్రాంతాల విషయమై పలు అంశాలు చర్చించారు. పర్యట నను పురస్కరించుకొని పరిపాలన అధికారి రైల్వే కమర్షియల్ మేనేజర్ ను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో రైల్వే కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఆంటోనీ, రమేష్, సాధనాల బాబు పాల్గొన్నారు.

# భూస్వచ్ఛీకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

### ఓటర్ల జాబితా సవరణ పనులు చురుగ్గా చేపట్టాలి : నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు



నాతవరం : భూస్వచ్ఛీకరణను వేగ వంతంగా పూర్తి చేయాలని నర్సీ పట్నం ఆర్డీవో రోణంకి గోవిందరావు ఆదేశించారు. శుక్రవారం నాతవరం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన మండలంలోని గ్రామ స్థాయి రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిపై కూడా సర్వే చేసి నివేదిక అందజేయాలన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ స్థలం ఎక్కడ ఉంది, వాటి వివరాలను గుర్తించాలన్నారు. అవసరమైతే పేదలకు స్థలాలు ఇవ్వడం కోసం అసైన్డ్, ప్రభుత్వ భూమిని తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా సవరణ పనులు చురుగ్గా చేపట్టాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు ఉన్న యువతీయువకులు ఓటర్లుగా చేర్పించాలన్నారు. తప్పులు, మార్పులు, చేర్పులు ఉంటే సరి చేయాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జె.శ్రీనివాస్, వీఆర్వోలు, బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కాకినాడ రేవును మేజర్ పోర్టుగా ప్రకటించాలి

యానాం : నూట ముప్పయ్ నాలుగు సంవత్సరాల చరిత్ర కలిగిన కాకినాడ రేవును కూడా మేజర్ పోర్టుగా ప్రకటించాలని మత్స్యకార నాయకులు మల్లాడి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.

కొత్తగా ఏర్పాటు చేయబోయే పోర్టులను మేజర్‌పోర్టుగా ప్రకటించి, వంద సంవత్సరాల పైబడిన కాకినాడ పోర్టుపై చిన్న చూపు తగదని మల్లాడి అన్నారు. 1885 సంవత్సరంలో కోరంగి రేవులో ఇసుకమేటలు వేసిన కారణంగా కాకినాడ పోర్టును ఎగుమతి/దిగుమతులకు అనువైన దేశంగా గుర్తించారని, ఎన్నివేల మంది కాకినాడ పోర్టుపై ఆధారపడి జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలో ఏ పోర్టును మేజర్ పోర్టుగా గుర్తించినా అభ్యంతరం లేదని, నూట ముప్పయ్ నాలుగు సంవత్సరాల చరిత్ర కలిగిన కాకినాడ పోర్టును విస్మరించవద్దని రాజేంద్ర విజ్ఞప్తి చేశారు. కాకినాడ పోర్టు విషయమై జిల్లాకు చెందిన మంత్రి వర్యులకు, పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు, జిల్లా కలెక్టరుకు బృందంగా వెళ్ళి వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

# అగ్రహారంలో భారీ అన్నదానం

యానాం: స్థానిక అగ్రహారంలోని గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నవరాత్రుల కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు ఐదువేల మంది భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు.

# కోటవురట్లలో బహుళ దివ్యాంగుల గుర్తింపు కార్యక్రమం



కోటవురట్ల : శుక్రవారం కోటవురట్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో దివ్యాంగుల బహుళ ప్రయోజన గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పథకంలో 92 మందిని అర్హులను గుర్తించారు. వీరికి వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామ రాజు చేతుల మీదుగా ధృవీకరణ పత్రం అందజేశారు. త్వరలో వీరికి కృత్రిమ అవయవాలు, మోటారు వెహికల్స్, ట్రై సైకిళ్లు సహా బస్ పాసులు అందించనున్నట్లు అందించనున్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఒ సువర్ణరాజు, ఈవోపీఆర్డీ కొండల రావు, వైసిపి అధ్యక్షులు పైల రమేష్, గ్రామ కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



ఆందోళన చేస్తున్న డప్పు కళాకారులు

నాతవరం : కెవిపిఎస్ అద్వర్యంలో శుక్రవారం డప్పు కళాకార్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని నాతవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డప్పు పండగ నిర్వహించి కళాకార్లుకు డప్పులు, గజ్జలు ఇవ్వాలని, డప్పు కళాకార్లకు డప్పు కళాకార్లకు పెన్షన్ వెబ్‌సైట్ ఓపెన్ చేయాలని కోరారు. 45 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమలో సిఐటియు డివిజన్ ప్రధాన కార్యదర్శి అడిగర్ల రాజు, పెదపూడి నాగరాజు, పెదపూడి లోవరాజు, సింహచలం, గంటేడ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## 23న స్కూల్ పేరెంట్స్ కమిటీలకు ఎన్నికలు

సబ్బవరం : స్కూల్ పేరెంట్స్ కమిటీల ఎన్నికలు 23న జరుగుతాయని ఎంఈఓ టి.మధుమూర్తి గురువారం విలేకర్లకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముందుగా ఒక్కో తరగతి నుండి ముగ్గురు పేరెంట్స్‌ను ఎన్నుకుంటారన్నారు. అన్ని తరగతులు నుండి ఎన్నికైన పేరెంట్స్ అంతా కలిసి స్కూల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను ఎన్నుకుంటారన్నారు. అదే రోజున 5 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. అనంతరం మొదటి సమావేశం నిర్వహిస్తారన్నారు.

## తాండవ సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

### తాండవ డిఇఇ రాజేంద్రకుమార్

కోటవురట్ల : తాండవ సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాండవ ప్రాజెక్టు డిఈఈ రాజేంద్రకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో 19 కిలో మీటర్ల వరకు సాగు నీరు అందించాల్సి ఉందన్నారు. కాలువ కింద ఆయకట్టు 5300 ఎకరాలు ఉందన్నారు. ప్రాజెక్టులో ఆశించిన స్థాయిలో నీరు లేకపోవడంతో కేవలం 14కిలో మీటర్ల మేరకు(కోటవురట్ల నుంచి నీలిగుంట వరకు) సాగు నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మిగతా ఐదు కిలో మీటర్ల చివరి భూములకు ప్రభుత్వం సరఫరా చేసే అవకాశం లేదన్నారు. ఒక వేళ రిజర్వాయర్ నీటి స్థాయి పెరిగితే లింగాపురం, కోటవురట్ల, సుంకపూర్, తంగేడు, రాట్నాలపాలెం, కైలాసపట్నం గ్రామాలకు చెందిన చివరి భూములకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం నీలిగుంట వరకు పారుతున్న సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆర్థిక చేయూతకు దరఖాస్తు చేసుకోండి

యలమంచిలి రూరల్ : ఆటో కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక చేయూతకు డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కనకారావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు ఆటో లేదా ట్యాక్సీకి ఓనర్‌గా ఉండి డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. దరఖాసు లను మీ సేవా, ఇంటర్‌నెట్ కేంద్రాలు, ఎంపిడిఒ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 25వ తేదీలోగా నమోదు చేసుకోవాలని సూచించారు.

## దివ్యాంగులకు సన్మానం

నాతవరం : దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సేవా సప్తాహం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దివ్యంగులకు జాతీయ కుత్రిమ. అవయవాలను గుర్తించి. అనంతరం సన్మానించారు. తదనంతరం. కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి బూత్ కమిటీలు పూర్తి స్థాయిలో వేయ డానికి శక్తి కేంద్రాలు ఏర్పాటు చేసి ఈనెల చివరి నాటికి పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

## రాచపల్లిలో వైద్య శిబిరం



రాచపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామంలో శుక్రవారం వైద్యాధికారి డి.శ్రీవిద్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అనారోగ్యంగా ఉన్న వారికి రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీవిద్య మాట్లాడుతూ ఇళ్ల వద్ద పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రజలు చర్యలు తీసుకోవాలని, వేడి పదార్థాలను తినాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుడా ఇళ్ల వద్ద మురుగునీరు లేకుండా చూసుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యపానం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ, ఎంపిహెచ్ఒ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతిని సత్కరించిన
## అంభేరుపురం వైసీపీ నాయకులు



చోడవరం : అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి సత్యవతిని చోడవరం మండలం అంభేరుపురం గ్రామ వై.సి.పి నాయకులు శుక్రవారం ఎంపి. నివాసంలో కలసి పుష్పగుచ్ఛం అందించి శాలువా వేసి ఘనంగా సత్కరించారు. అనకాపల్లి ఎంపీగా ఘన విజయం సాధించడంతో పాటు బొగ్గు, స్టీల్, స్టాండింగ్ కమిటీలో సభ్యురాలిగా, జిల్లా టెలిఫోన్ సలహా సంఘం సభ్యురాలిగా ఎంపీ సత్యవతిని నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంభేరుపురం గ్రామ వై.సి.పి, నాయకులు శరగడం రామకృష్ణ, దాడి వెంకట అప్పారావు, నడు పూరి దేముడు, ఏడువాక శ్రీరాములు, దాడి ముత్యాలనాయుడు, తగరంపూడి సాయి, పిల్లా గణేష్, తనకల జగ్గారావు, సియాద్రి అప్పారావు, పైల వెంకటరావు, దమ్ము అప్పలనాయుడు, పూతి శ్రీనివాసరావు,కొల్లి మురళి, నడుపూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారణపై విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మాకవరపాలెం : స్వచ్ఛతహీ సేవ 2019 ప్లాస్టిక్ రహిత భారత్ కార్యక్రమంలో శుక్రవారం మాకవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ చేశారు. ప్లాస్టిక్ వద్దు గుడ్డ సంచులు ముద్దు, అమారాభారత్ స్వచ్ఛ భారత్, ప్లాస్టిక్ నిషేదిద్దాం పర్యావరణాన్ని కాపాడు దామంటూ నినాదాలు చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూబ్ వెల్ఫేర్ సొసైటీ మేనేజర్ బంగారు ఎర్రినాయుడు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 27 వరకు ఉద్యమంలా చేపట్టి మహాత్మగాంధీ 150వ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 నాటికి పూర్తిగా 50 శాతం మైక్రోన్స్ కంటే తక్కువ గల ప్లాస్టిక్‌ను నిషేదించాలని, అక్టోబర్ 27 దీపావలి నాటికి మిగిలిన ప్లాస్టిక్‌ను మంటల్లో వేసి అప్పటి నుండి పూర్తిగా నిషేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ సామాజిక బాద్యతగా నీటి నిల్వల కోసం పర్యావరణ పరిరక్షణ కోసం భవిష్యత్ తరాల కోసం పరిశుభ్రత పచ్చదనం ఆరోగ్యం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ వర్మ, శ్రీదేవి, ఎస్‌పిఎల్ పూడి స్వామి, బివికె.హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆటో, ట్యాక్సీ, మాక్సీ క్యాట్ వాహన యజమాని కమ్ డ్రైవర్లకు
# సంవత్సరానికి రూ.10,000 ఆర్థిక సహాయం



పెద్దాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఆటో,ట్యాక్సీ,మాక్సీ క్యాట్ వాహన యజమాని కమ్ డ్రైవర్లకు సంవత్సరానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందని పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్ వెల్లడించారు. శుక్రవారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో పెద్దాపురం పట్టణ ఆటో యూనియన్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో, టాక్సీ, మాక్సీ క్యాబ్ యాజమానులకు కమ్ డ్రైవర్లకు ఇన్సూరెన్స్,ఫిట్ నెస్, మరమ్మతుల నిమిత్తం పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయనుందని, వారందరూ ఈ పథకంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ నెల 25వ తేదీ లోపు సొంత వాహనం గల యజమానులు, డ్రైవర్లు మీ సేవలో మన్ సర్వీస్ సెంటర్ నందు గాని ఆన్‌లైన్లో దరఖాస్తులు నమోదు చేయించుకుని రశీదు పొందా లన్నారు.ఆన్ లైన్లో నమోదు కాని యెడల దరఖాస్తు పూర్తి చేసి అందజేయ వచ్చని తెలిపారు. వార్డు వాలంటీర్లు ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తులను పరిశీలన చేస్తారని తెలిపారు. వచ్చేనెల 1వ తేదీ నుండి దరఖాస్తు పరిశీలన చేసిన తదుపరి జిల్లా కలెక్టర్ మంజూరు పత్రాలు జారీ చేస్తారని తెలిపారు. మంజూరు పత్రాలు జారీ చేసిన లబ్ధిదారు లకు ఆర్థిక సహాయం అందజేయ డం జరుగుతుందని,ఈ ఆర్థిక సహా యం 2019-20 ఆర్థిక సంవత్సరం నకు మంజూరు చేయబడు తుందని చెప్పారు.ఈ స్కీమ్ నందు కుటుంబం అనగా భర్త, భార్య, మైనర్ పిల్లల ఎవరి పేరున వాహనం వున్న ఈ ఆర్థిక సహాయం వారికి అందజేయబడు తుందన్నారు. సంబంధిత డ్రైవర్లు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు,వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, రుణం లేని బ్యాంకు బుక్ మొదటి పేజీ, కుల ధృవీకరణ పత్రం దరఖాస్తుతో పాటు సమర్పించాలని అన్నారు.వార్డు వాలం టీర్లు ఈ దరఖాస్తును పరిశీలించి మరియు వాహన యజమాని సంరక్షణలో వాహనం ఉందో లేదో తెలుసుకుని సదరు దరఖాస్తులను మున్సిపల్ కమీషనర్ కు పంపుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టాక్సీ డ్రైవర్ల అసోసియేషన్ ప్రతినిధులు సింహాచలం,డి.నాగభూషణం,జి. శ్రీనివాస్,కామరాజు,యాకోబు, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై ఆదివాసీలు ఉద్యమించాలి
## ఆదివాసీల సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను



అనంతగిరి : ఆదివాసీల హక్కుల సాధనకై ఆదివాసీ నాయకులు, సంఘాలు, యువకులు మన ఆదివాసీల హక్కుల సాధనకై కలిసి కట్టుగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీసంక్షేమ పరిషత్ ప్రధానకార్యదర్శి కుంజశ్రీను ఆదివాసీ యువతకు పిలుపునిచ్చారు. మండలకేంద్రములో ఆదివాసీ సంక్షేమపరిషత్ అద్వర్యములో శుక్రవారం సామాజికభవనంలో జరిగిన హక్కుల సాధనపరిషత్ సమావేశంలో ఆదివాసీల హక్కుల పై ఆదివాసీ సంక్షేమపరిషత్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుంజశ్రీను మాట్లాడుతూ భారత రాజ్యాం గము ద్వారా ఆదివాసీలకు కల్పించ బడిన హక్కుల సాధనకై ప్రతి ఆదివాసీ ఉద్యమిం చాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆదివాసీ ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉన్నప్పటికీ అక్రమ కట్టడాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని రెవిన్యూ అధికారులు మాత్రం కబ్జదారులపై ఎటు వంటి చర్యలు తీసుకోవడలేదని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా ఆదివాసీలకు రాజ్యాంగ ఫలాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలి పోతున్నామని అన్నారు. విద్య, వైద్య, ఉద్యోగ, రాజ కీయ ఫలాలు గిరిజననేతరులు, నకిలి గిరిజనులకు దక్కు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన ఆదివాసీల హక్కుపై ప్రతిగిరిజనుడు ఉద్యోమించాలని హాజరైన గిరిజన యువకులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన యువకులు, జిల్లా కార్యదర్శి వంతల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పుదుచ్ఛేరి పౌష్టికాహార ఉత్సవాలు



యానాం : పుదుచ్చేరి పౌష్టికాహార ఉత్సవాలు 2019 సందర్భంగా శుక్రవారం స్థానిక శారదా విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం పై స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ చెక్కపల్లి లక్ష్మీ బాయి పాల్గొని పౌష్టికాహారం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పాలు, గ్రుడ్లు వంటివి ఆహారంగా ప్రతిదినం తీసుకుంటే పౌష్టికాహారం మనుషులలో పుష్కలంగా ఉంటుంది అన్నారు. ఆ విధంగా ప్రతి విద్యార్థులు ఆహారం తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చుక్కల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్‌ఐవి స్థితి అందరూ తెలుసుకోవాలి



సబ్బవరం : మండలంలోని మొగలిపురం గ్రామంలోని మరిడి మాంబ గుడి దరి ఉన్న ఆటోస్టాండ్ వద్ద చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆటో డ్రైవర్లకు హెచ్‌ఐవి ఎయిడ్స్, ఎస్‌టిఐ, టిబి వ్యాధులపై నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సుమారు 40 మందికి సిబిహెచ్‌టి రక్త పరీక్షలు చేసి హెచ్‌ఐవి స్థితి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్‌పై అందరికీ అవగాహన తప్పనిసరిగా ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.పి ఎమ్.అప్పారావు, సూపర్‌వైజర్ ఎస్.వి.పి రమణ, ఏఎన్‌ఎమ్ జాన్స్, లింక్ వర్కర్స్, జి కృష్ణ, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కె.రామారావు, నాని, సెక్రటరీ కె.కనకరాజు, ఎల్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కన్నూరు యువసేన ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన

పరవాడ : పరవాడ మండలము తాణాం గ్రామంలో కన్నూరు యువసేన అద్వర్యంలో శ్రీశ్రీ శ్రీసిద్దివినాయకుని ఉత్సవముల్లో బాగంగా బారీ అన్నసమారాధనను ఏర్పాటుచేస్తున్నామనీ కన్నూరు యువసేన సభ్యులు శుక్రవారము ఒకప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీవైస్ చైర్మన్ కన్నూరు వెంకట రమణ, తాణాం మాజీ ఎంపిటిసి సభ్యులు కన్నూరుదేవి హాజరుఅవుతారనీతెలిపారు. ఈ అన్నసమారాధనలో గ్రామంలో గల భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కన్నూరు యువసేన సభ్యులు కోరారు.

# ఆటో, ట్యాక్సీ, క్యాబ్ యాజమానులు, డ్రైవర్లకు ఆర్థిక సాయం
## నర్సీపట్నం ఎంవి ఇన్‌స్పెక్టర్ సంజీవరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంవి ఇన్‌స్పెక్టర్ సంజీవరావు

నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆటో,ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ యాజమానులకు, డ్రైవర్లకు ఆర్థిక సహాయం కోసం రూ.10వేలు సహకారం అందించేందుకు నిర్ణయించినట్లు నర్సీపట్నం మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆటో, ట్యాక్సీ యాజమానులకు, డ్రైవర్లకు జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయా వాహన యాజమానులు ఇన్స్యూరెన్స్, ఫిట్‌నెస్ మరమ్మత్తుల అవసరాల కోసం ఈ ఆర్థిక సహాయం మంజూరు చేశారన్నారు. ఈ నెల 14 నుండి దరఖాస్తులు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ నెల 25న దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరి తేదీగా నిర్ణయించారన్నారు. గ్రామవాలంటీర్లు ఈ నెల 30లోగా ఆయా దరఖాస్తులను పరిశీలన చేస్తారన్నారు. జిల్లా కలెక్టర్ అక్టోబర్ 1న మంజూరు పత్రాలు జారీ చేస్తారన్నారు. లబ్ధిదారులకు అక్టోబర్ 4లోగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. స్కీమ్‌కు సంబం ధించి లబ్ధిదారులు అర్హులైన వారు ఆధార్, తెల్లరేషన్ కార్డు, వాహన సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్సు, రుణం లేని బ్యాంక్ పాసు పుస్తకం పేజి, అకౌంట్ వివరాలు, కులదృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. కావున అర్హులైన ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్లు, యాజమానులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, మున్సిపల్ సిబ్బంది, ఆటో, డ్రైవర్లు, యాజమానులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



యానాం : బీజేపీ సేవా సప్తాహ కార్యక్రమాలు బీజేపీ పార్టీ దేశమంతట నిర్వహిస్తున్న సందర్భంగా యానాం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలతో కలిసి స్థానిక న్యూ బస్టాండ్, ఓపెన్ ఆడిటోరియంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో పెంపుడు జంతువుల అయినా పశువులు, పందులు, కుక్కలు విడిచిన వ్యర్థాలతో ఈ ప్రాంతం అంతయు అస్తవ్యస్థంగా ఉండడంతో శుభ్రపరిచినట్లు తెలిపారు. అదేవిధంగా న్యూ బస్టాండ్, ఓపెన్ ఆడిటోరియం బూజులు దులిపి నీటితో శుభ్రపరచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాం బీజేపీ అధ్యక్షులు గుత్తుల గోవింద జయరామారావు నల్లా వెంకన్న, సేవా సప్తాహ కన్వీనర్ దవులూరి పతి, కాకి నాగేశ్వరరావు, పెసల వెంకటేష్, సబ్బతి లోకేశ్వర్ రావు, పిల్లా సాయి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. .

# ఐక్య పోరాటాలతోనే కార్మిక హక్కులను కాపాడుకోవాలి




రోలుగుంట : బీజేపీ వైయస్సార్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు ఐక్య పోరాటాలతోనే ఎదుర్కోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం రోలుగుంట మండలంలో సిఐటియు మహా సభ జరిగింది. ఈ సభను ఉద్దేశించి కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు, ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా అతి తక్కువ వేతనాలు ఇచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. అంగన్వాడీ, ఆశ, మిడ్డేమిల్, ఐకెపి, పంచాయతీ తదితర కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో సిఐటియు నాయకులు కె.గోవిందరావు, ఈరెల్లి చిరంజీవి, ప్రసన్న, లక్ష్మి, ఐకెపి నాయకులు జ్యోతి, ఆశ, అంగన్వాడీ, మిడ్డేమిల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గజపతినగరంలో
## గ్యాస్ లీకై అగ్నిప్రమాదం



చోడవరం : మండలంలోని గజపతినగరం గ్రామంలో వేగి మురళీ కృష్ణారావుకు చెందిన ఇంటిలో శుక్రవారం గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉదయం 6.15 గంటల సమయంలో మురళీ కృష్ణ భార్య కోటేశ్వరమ్మ ఇంటిలో వంట చేస్తుండగా పైప్ నుంచి గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. మంటలు అదుపుచేసే క్రమంలో కోటేశ్వరమ్మ చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. మంటలు అదుపులోకి రాకపోవడంతో చోడవరం అగ్నిమాపక కేంద్రంకు సమా ఛారం అందించడంతో వెంటనే చేరుకుని మంట లను అదుపు చేశారు.

ఈ ప్రమాదంలో ఫ్రిజ్, ఇన్వెర్టర్, రెండు మిక్సీలు, గదిలో నిలువ ఉన్న కిరాణా సామాన్లు, ఇతర వస్తువులు అగ్నికి ఆహుతి అయినట్లు అగ్నిమాపక అధికారి జి.వల్లయ్య తెలిపారు.సుమారు 70 వేలు ఆస్థినష్టం జరిగి ఉంటుందని ఫైర్ సిబ్బంది తెలిపారు.




విశాఖపట్నం పోర్ట్ అతిథి గృహంలో జరుగుతున్న నాలుగు జిల్లాల ప్రాంతీయ సదస్సుకు హాజరైన గౌరవ రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ కు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికిన రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కృష్ణ బాబు

## ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో యాంటీ టి.బి డే

భీమునిపట్నం: ప్రతీనెల మూడవ శుక్రవారం ఏంటీ టి.బి డే నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం భీమిలి, తగరపువలస ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలలో ఏంటీ టి.బి డే కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు సిద్దార్థ్ కుమార్, నారాయణ రావు, భార్గవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా.సిద్ధార్ధ్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి గ్రస్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్షయవ్యాధి నివారణ తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, వారికి ఉచితంగా మందులు పంపిణీ గురించి తదితర అంశాలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, చక్రవర్తి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత

భీమునిపట్నం: ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పదకం ఆధ్వర్యం లో శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పరిసరాల శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. విద్యార్ధులను ప్రిన్సిపాల్ డాక్టర్ గ్లోరీ దయాకుమారి అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎన్. ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మమ్మ, విద్యార్ధులు పాల్గొన్నారు.



అనకాపల్లి ... స్థానిక గవరపాలెం దిబ్బవీధి వద్ద వినాయక ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్, ఈ అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన వీరిని నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మెయిన్‌రోడ్‌లో గల వైష్ణవీ స్కూల్ వద్ద శుక్రవారం డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు, 96 వజయంతి వేడుకలు మళ్ల సురేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా సురేంద్ర మాట్లాడుతూ అక్కినేని మృతి సీనిరంగానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో విల్లూరి సూరిబాబు, మళ్ల రాజా, మళ్ల సంజీవ్, దొడ్డి రమేష్, పొలమరశెట్టి చందు, సిహెచ్ అవతారం, గోల్డ్ వాసు, జోగినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చెడి తాలింఖానా పూజా ప్రారంభం

అమలాపురం,: దపరా ఉత్సవాల సందర్బంగా ప్రతి ఏటా అబలాపురంలో ఘనంగా నిర్వహించే చెడి తాలింఖానా ప్రారంభపూజలు స్థానిక గండువిది మైనర్స్ పార్టి ఆధ్వర్యంలో గురువారం రాత్రి శ్రీశేషశయన ఆలయ ప్రాంగణం వద్ద జరిగాయి. దసరా రాత్రి ప్రదర్శించే చెడి తాలంఖానాలు శిక్షణా కార్యక్రమం నేటి నుండి 10రోజుల పాటు సాగుతాయని నిర్వహకులు తెలిపారు.యువకులు క్రమశిక్షణతో,ఎరశద్ధతో అభ్యశించే ఈ తాలింఖానా విధ్యలను దశమి రోజున ప్రదర్శిస్తారని తెలిపారు. విజయదశమి అక్టోబర్8(మంగళవారం) వచ్చినందున 9వతేది బుధవారం సాయింత్రం నుంచాఇ వాహన సేవలు,తాలింఖానా ఊరేగింపులు ఉంటాయని తెలిపారు.ఈకార్యక్రమంలో అధ్యక్షులు గండు సూర్యప్రకాశరావు,పడాల నరసింహరావు,మామిడిపల్లి రాంబాబు,గారపాటి శాస్త్రి,గోకరకొండ ప్రసాద్,పళ్ళ ప్రసాద్,గోకరకొండ బాబి,తోట విస్సు ,మామిడిపల్లి శేషు,గండు బాబి,పళ్ళ బాబి,మామిడిశెట్టి వీరాస్వామి,గండు రాజు గారపాటి మార్తాండ,గోకరకొండ వీరబ్రద్రరావు,గోకరకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

# వృధ్ధులకు పాలు ,రొట్టెలు పంపిణీ

భీమునిపట్నం: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకుని ఈనెల 14 నుంచి 20వరకూ జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం భీమిలి మండలం నిడిగట్టు ఉన్న సాయిబాబా సద్గురు సేవా,వృద్ధాశ్రమం లోని 40 మంది వృద్దులకు పాలు,రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా భీమిలి బిజెపి నాయకులు సత్తరవు వాయునందనరావు వృద్ధులకు ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భీమిలి ఇన్ ఛార్జ్ బిజెపి సీనియర్ నాయకులు ఉప్పాడ. అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ పుట్టినరోజు సందర్భంగా సేవాసప్తాహం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబిసి నగర అధ్యక్షులు కోరాడ అప్పారావు,,నగర కార్యదర్శి వాసుపిల్లి శ్రీవారి, భీమిలి రూరల్ అధ్యక్షుడు వాసుపిల్లి బోడయ్య, ఆనందపురం అధ్యక్షులు పి.వి.వి ప్రసాద్, బిజెపి నాయకులు రాము,వాగ్దేవి,రాజారావు తదితరులు పాల్గొన్నారు



# ఎఎన్ఆర్ 96వ జయంతి ఉత్సవాలు

విశాఖపట్నం: నాటకం నటనకు పునాది అని చెప్పిన మహోన్నత వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు అని వక్తలు కొనియాడారు 96వ జయంతి పురస్కరించుకుని పార్టీ మా ప్రాణం అనే సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ప్రేమ సమాజంలో అక్కినేని ప్రత్యేక సినీ సంగీత విభావరి నిర్వహించారు కార్యక్రమాన్ని డిప్యూటీ కలెక్టర్ ప్రమీల గాంధీ విశాఖ కళా సంఘాల అధ్యక్షులు మూర్తి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదల కలిగిన వ్యక్తి అక్కినేని అని జీవితాన్ని నటన నట జీవితం గా మార్చుకున్న వ్యక్తిగా వారు వ్యాఖ్యానించారు తెలుగు నటులలో ప్రముఖమైన వ్యక్తిగా క్యాతి నటించిన అక్కినేని అన్ని పాత్రలకు జీవం పోశారు అని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు కార్యక్రమంలో చౌదరి అప్పారావు ఎన్ వి నరసింహారావు నాగులపల్లి వెంకటేశ్వర రావు వెంకటేష్ మాస్టారు పని స్వామి గోపాలరావు అలాగే అక్కినేని జీవిత విశేషాలపై ఆత్మీయ ప్రసంగాన్ని వినిపించారు అనంతరం కార్యక్రమంలో అనంతరం కార్యక్రమంలో వివిధ అక్కినేని గీతాలను ఆలకించి ఆలపించి ఆకట్టుకున్నారు



## బాధ్యతలు స్వీకరించిన జీవీఎంసీ జోనల్ కమీషనర్ శ్రీరామ్మూర్తి

అనకాపల్లి: జివిఎంసీ జోనల్ కమీషనర్‌గా నూతనంగా నియమితులైన శ్రీరామ్మూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను పలువురు ఈసందర్బంగా అభినందించారు. వినాయక సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ ఈసందర్బంగా సాలువాతో సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని ఈసందర్బంగా శ్రీరామమూర్తి తెలిపారు. ప్రజల సమస్యలు తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎల్లవేలల అందరికీ అందుబాటులో ఉంటారని చెప్పారు. మౌళిక సదుపాయల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆడారి కుమార్, ఆళ్ల జగ్గారావు, కెఎం నాయుడు హరినాధబాబు, ఆడారి శ్రీను, దొడ్డి హరి కొయిలాడ గణేష్ బొడ్డేడ ఈశ్వర్, పెంటకోట వరప్రసాద్, అల్లు త్రినాధ్, బొడ్డేడ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## అమెరికన్ కాన్సులేట్ బృందం గీతం సందర్శన

సాగర్‌నగర్ : భారతీయ యువతకు అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి గల అవకాశాలు, సవాళ్ళు, ప్రస్తుత వీసా నిబంధనలు తదితర అంశాలపై విద్యార్ధులకు అవగాహన కలిగించేందుకు గాను అమెరికన్ కాన్సులేట్ బృందం శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం వైస్ కాన్సుల్ బెంజిమిన్ ఆర్ లెవెలిస్, కాన్సులేట్ అధికారులు జెర్రీ ఆర్ ముర్రే, అనురాధ సెల్వరాజన్, ఎ. వసుంధర, ఎస్. గుమ్మడి తదితరులు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, పరీక్షా విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ మురళీధర రావుతో సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ ర్యాంకింగ్‌లో అగ్రస్థానం సాధించడానికి గీతం ప్రణాళికాయతంగా ముందుకు సాగుతోందని, అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాలతో ఇప్ప టికే అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకు న్నామని వివరించారు. గీతం నుంచి ఏటా రెండు వేల మందికి పైగా విద్యార్ధులు బహుళజాతి సంస్థలలో ఉద్యోగాలు సాధిస్తున్నారని వివరించారు. విద్యార్ధులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి అమెరికాలోని విశ్వవిద్యా లయాల సహకారం తీసుకుంటున్నామని వివరిం చారు. గీతం సాధిస్తున్న ప్రగతిని అమెరికన్ వైస్ కాస్సూల్ బెంజిమిన్ అభినందించారు. అనంతరం జరిగిన విద్యార్ధులతో ముఖాముఖి కార్యక్రమంలో పలు సందేహలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో పలువురు గీతం అధికారులు, సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.




# మేజర్ పోర్టుగా కాకినాడ

### - అధికారులకు మల్లాడి విజ్ఞప్తి

కాకినాడ : తూర్పుగోదావరి జిల్లాకు తలమానికంగా నిలిచి ఎంతో చరిత్ర కలిగిన కాకినాడ మేజర్ పోర్టును గుర్తించి మార్పు చేయాలని మత్స్యకార నాయకుడు, మల్లాడి రామారావు మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. 1885వ సంవత్సరం నుంచి కోరంగి రేవుగా ప్రసిద్ధి చెందిన ఓడరేవు క్రమంగా కాకినాడకు మారిందని గుర్తు చేశారు. అంతటి గుర్తింపు ఉన్న కాకినాడ రేవును మేజర్ రేవు పట్టణంగా గుర్తించాలని కోరారు. ఈ మేరకు మంత్రులకు అధికారులకు వినతి పత్రాలను త్వరలో ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు.








## మార్టూరు క్వారీలపై విజిలెన్స్ దర్యాప్తు జరపాలి



అనకాపల్లి: మండలంలోని మార్టూరు గ్రామంలో ఉన్న క్వారీలపై విజిలెన్స్ దర్యాప్తు జరపాలని గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కొల్లి అప్పారావు డిమాండ్ చేసారు. ఈమేరకు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి , ఘనుల శాఖా మంత్రి, మైన్స్ & జియాలజీ, మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అలాగే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసారు. మార్టూరులో 18 క్వారీలు ఉన్నాయన్నారు. సుమారు సర్వే నెంబరు 1లో 500 ఎకరాల క్వారీని ఇష్టానుసారంగా నిబందనలకు విరుద్దంగా తరలించుకుపోతున్నారని చెప్పారు. అంచనాలు వేయించాలన్నారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ వారిత విచారణ జరిపిస్తే కోట్లాది రూపాయలు ప్రబుత్వానికి ఆదా అవుతుందన్నారు. చౌదరీల చేతుల్లో చిక్కుకున్న క్వారీలను వెంటనే స్వాదీనం చేసుకోవాలని ప్రభుత్వ సొమ్మును దోచుకుతింటున్న వారి నుండి రికవరీ చేయాలని అప్పారావు డిమాండ్ చేసారు.

## ఎంపీకి అభినందనలు తెలిపిన చందు



అనకాపల్లి: పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (స్టీల్ అండ్ కోల్) సభ్యురాలుగా, జిల్లా టెలిఫోన్ సలహా సంఘం అధ్యక్షులు గా ఎమ్ పి డాక్టర్ కె. సత్యవతి నామినేట్ ఐన సందర్బంగా శుక్రవారం ఎమ్ పి కార్యాలయంలో వై సి పి నాయకులు కాంగ్రేగుల చందు కలిసి ఎమ్ పి సత్యవతి ని అభినందించారు. ఈ సందర్బంగా చందు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా స్థానిక ఎం.పి ఎవరు ఈ పదవికి నామినేట్ కాలేదని, మొట్టమొదటి సరిగా స్థానిక ఎం.పి స్టాండింగ్ కమిటీ కి ఎంపిక కావడం శుభపరిణామమన్నారు. విశాఖపట్నం జిల్లా టెలిఫోన్ సలహా సంఘం అధ్యక్షులు సత్యవతి అమ్మ నామినేట్ కాబడి నందుకు కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎమ్ పి కి అభినందనలు తెలిపిన వారిలో ఆడారి రాజు, బొడ్డేడ కిరణ్, పి. శివ, తదితరులు ఉన్నారు.

## చెడి తాలింఖానా పూజా ప్రారంభం

అమలాపురం,: దపరా ఉత్సవాల సందర్బంగా ప్రతి ఏటా అబలాపురంలో ఘనంగా నిర్వహించే చెడి తాలింఖానా ప్రారంభపూజలు స్థానిక గండువిది మైనర్స్ పార్టి ఆధ్వర్యంలో గురువారం రాత్రి శ్రీశేషశయన ఆలయ ప్రాంగణం వద్ద జరిగాయి. దసరా రాత్రి ప్రదర్శించే చెడి తాలంఖానాలు శిక్షణా కార్యక్రమం నేటి నుండి 10రోజుల పాటు సాగుతాయని నిర్వహకులు తెలిపారు. యువకులు క్రమశిక్షణతో,ఎరశద్ధతో అభ్యశించే ఈ తాలింఖానా విధ్యలను దశమి రోజున ప్రదర్శిస్తారని తెలిపారు.విజయదశమి అక్టోబర్8 (మంగళవారం) వచ్చినందున 9వతేది బుధవారం సాయింత్రం నుంచాఇ వాహన సేవలు,తాలింఖానా ఊరేగింపులు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గండు సూర్యప్రకాశ రావు,పడాల నరసింహ రావు, మామిడిపల్లి రాంబాబు,గారపాటి శాస్త్రి,గోకరకొండ ప్రసాద్,పళ్ళ ప్రసాద్,గోకరకొండ బాబి,తోట విస్సు ,మామిడిపల్లి శేషు,గండు బాబి,పళ్ళ బాబి,మామిడిశెట్టి వీరాస్వామి,గండు రాజు గారపాటి మార్తాండ,గోకరకొండ వీరబ్రద్రరావు,గోకరకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్కినేని జయంతి వేడుకలు

కాకినాడ: దాదాసాహేబ్ పాల్కే అవార్డు గ్రహీత పద్మభూషణ్ మహానటుడు దివంగత డా. అక్కినేని నాగేశ్వరరావు 96వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.కాకినాడ సంత చెర్వు వద్దగల సంగీత లాడ్జి ఆవరణలో జరిగిన కార్యక్రమానికి కాకినాడ సిటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై అక్కినేని చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.తెలుగు చిత్రసీమ ఉన్నంత కాలం అక్కినేని చిరస్మరణీయుడని కొనియా డారు.తానుఅక్కినేని అభిమానని అన్నారు.ప్రతీ ఏటా అక్కినేని జయంతి వేడుకలు నిర్వహిస్తున్న సంగీత లాడ్జి అధినేత డిఎస్ఎన్.రాజు అభినందనీయుడన్నారు.నిర్వాహకులు రాజు మాట్లాడుతూ అక్కినేని భౌతికంగా లేక పోయినా ఆయన నటించిన చిత్రాలు ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తాయని తెలిపారు.

# దేశం, రాష్ట్రం బాగుండాలి

## • హైందవ ధర్మం, హిందూధర్మం పరిరక్షింప బడాలి

## • విశాఖపట్నం పీఠాధిపతి స్వరూపానందేంద్ర, ఉత్తరాధిపతి స్వాత్మానందేంద్రలకు విశాఖలో ఘనంగా స్వాగతం



శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామిని దర్శించుకున్న యంపీ విజయసాయిరెడ్డి, విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, నగర వైకాపా అధ్యక్షుడు వంశీకృష్ణ, కార్పొరేట్ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

విశాఖ సిటీ : లోకకల్యాణం, సర్వజన సంక్షేమం, సామాజిక వికాసం ధ్యేయంగా రెండు నెలలుగా ఋషికేశ్‌లో గల విశాఖ శ్రీ శారదా పీఠం శాఖా భవనంలో షణ్మతస్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య సంప్రదాయ విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి వారు మరియు ఉత్తరాధిపతి శ్రీ స్వాత్మానందేంద్రసరస్వతీ స్వామివారు చాతుర్మాస్య దీక్ష ముగించుకుని శుక్రవారం విశాఖపట్నం శ్రీ శారదాపీఠానికి చేరుకున్నారు.

విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి గడచిన పన్నెండు సంవత్సరాలుగా ఋషికేశ్‌లోని పుణ్య గంగానదీ తీరాన ప్రతీ సంవత్సరం చాతుర్మాస్యాన్ని సభక్తికంగా కొనసాగిస్తున్నారు. ఉత్తరాధికారిగా ఇటీవల నియమితులైన శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి కూడా ఈ ఏడాది తొలిసారిగా చాతుర్మాస్యాన్ని శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భముగా పీఠాధిపతులు మాట్లాడుతూ దేశం, రాష్ట్రం బాగుండాలి. హైందవ దర్మం, హిందూధర్మం పరిరక్షింప బడాలి అని ఈ రెండు నెలలు సాధువులు, సంతులతో ఋషికేశ్‌లో అనేక కార్యక్రమాలు, సభలు ఏర్పాటు చేశామన్నారు. ఈ రెండు నెలలు చాతుర్మాసదీక్ష ముగించుకుని విశాఖపట్నం రావటం ఎంతో ఆనందంగా ఉన్నది అన్నారు. పూజ్యస్వాములకు వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. పీఠప్రాంగణంలో కూడా అనేక మంది భక్తులు స్వాగతం పలికారు. అలాగే వివిధ దేవాస్థానాల కార్యనిర్వాహణాధికారులు, సిబ్బంది ఈ సందర్భముగా ఇరువురు స్వాములను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు విజయసాయిరెడ్డి, వి.ఎమ్.ఆర్.డి.ఏ చైర్మెన్ ద్రోణంరాజు శ్రీనివాస్, పెందుర్తి శాసనసభ సభ్యుడు అన్నంరెడ్డి అధీప్ రాజ్, పీఠం ట్రస్టీలు డి.నరసింహారెడ్డి, ఎన్.సుబ్బారావు, ఆర్.శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, మాజీ ఎం.పి పొందులేటి శ్రీనివాసరెడ్డి, అఖిల భారత బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ద్రోణంరాజు రవికుమార్ కరణ్ రెడ్డి, జలవిహార్ రామరావు, వై.సి.పి. నాయకులు చొక్కాకుల వెంకట్రావు, వంశీకృష్ణ, శరగడం చిన్నపల్లనాయుడు, ముమ్మన దేముడు, బొగ్గు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





విమానాశ్రయంలో స్వామీజీకి స్వాగతం పలుకుతున్న మాజీ పీసీసీ సంయుక్త కార్యదర్శి డా. బొగ్గు శ్రీను



శ్రీచరణులకు స్వాగతం పలుకుతున్న పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తదితరులు



ఋషికేశ్‌లో చాతుర్మాస్య దీక్ష పూర్తి చేసుకొని శుక్రవారం నగరానికి వచ్చిన శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మరియు స్వాత్మానందేద్ర సరస్వతి మహాస్వాములను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని గజ మాలతో సత్కరించి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, అమర్, రాజేష్, శ్రీకాంత్ వర్మ పాల్గొన్నారు.

# మద్యాన్ని తగ్గించేందుకే ప్రభుత్వ దుకాణాలు

### పర్యాటక శాఖ మంత్రి ఎం శ్రీనివాసరావు



విశాఖపట్నం : రాష్ట్రంలో మద్యం వాడకాన్ని తగ్గించే క్రమంలోనే ప్రభుత్వ దుకాణాలను ప్రవేశపెడుతున్నట్లు పర్యాటక సాంస్కృతిక క్రీడలు శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల ఉద్యోగులకు శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నవరత్నాలు లో భాగంగా దశలవారీగా మద్యనిషేధం అమలు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆదాయం హఠాత్తుగా తగ్గకుండా ఉండేందుకు, ప్రజలు మద్యానికి బానిసలుగా కాకుండా చూసే క్రమంలో ప్రభుత్వ ఉద్యోగులను నియమించారన్నారు. సూపర్వైజర్లకు సేల్స్ మాన్ లకు రూ 17,500/-; రూ.15,000/- జీతం ఇస్తారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల కాలంలో నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు. శిక్షణ కార్యక్రమంలో మద్యం దుకాణాల నిర్వాహకులు నిర్వర్తించవలసిన విధివిధానాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని విధులు నిర్వర్తించాల్సిందిగా అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. సంయుక్త కలెక్టర్ ఎల్.శివశంకర్ పడుతూ ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులు క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీలతో రికార్డులు నిర్వహించాలన్నారు. నగదు నిర్వహణలో లో జాగ్రత్తలు, మెళు కువలు తెలుసుకోవాలన్నారు. ఎటువంటి ఒత్తిడులకు లొంగ రాదన్నారు. రాష్ట్రంలో మద్యం తాగే వారి సంఖ్యను తగ్గించాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో 400 షాపులను 320 కి తగ్గించారని వచ్చే ఏడాది 20 శాతం అనగా 64 షాపులను తగ్గించడం జరుగుతుంది అన్నారు. కాబట్టి ప్రస్తుత ఉద్యోగాన్ని పార్ట్ టైం ఉద్యోగం గా భావించి పని చేయాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మంత్రి నియామక పత్రాలను అందజేశారు. అభ్యర్థులు మంత్రి ని ఘనంగా సత్కరించారు. అనంతరం విధి నిర్వహణ, విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రతిష్ట, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, గాజువాక సూపరింటెండెంట్ అన్నపూర్ణ, డిపో మేనేజర్లు ఎన్.వి.రమణ, బి శ్రీనివాస్, ఇనస్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# '25లోగా దరఖాస్తు చేసుకోండి'

### రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు వెల్లడి



అమరావతి: ప్రభుత్వం అందజేయనున్న రూ.10 వేలు ఆర్థిక సాయానికి అర్హులైన ఆటో, ట్యాక్సీ డ్రైవర్లందరూ ఈ నెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు శుక్రవారం వెల్లడించారు. సొంతంగా ఆటో, ట్యాక్సీ ఉండి.. వారే నడుపుకునే వారికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందించనున్న సంగతి తెలిసిందే. భార్య, భర్తను ఓ యూనిట్‌గా తీసుకుని సాయం అందిస్తారు. కొడుకు, కూతురు ఇదే వృత్తిలో ఉండి వివాహం కాకున్నా.. మేజర్లు అయితే చాలు.. వారిని మరో యూనిట్‌గా పరిగణిస్తారు. వారు కూడా ఆర్థిక సాయం పొందడానికి అర్హులేనని రవాణా శాఖ కార్యదర్శి స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తర్వాత 160 కోట్ల రూపాయలతో రోడ్ల మరమ్మతులు చేపడుతామని తెలిపారు. 86 వేల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో.. 40 వేల దరఖాస్తులు ఆఫ్‌లైన్‌లో అందాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లైసెన్స్ తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఆటో, ట్యాక్సీలు నడుపుకునే వారు కూడా ఈ ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకోవచ్చని కృష్ణబాబు వెల్లడించారు. అక్టోబర్ 4 నుంచి అర్హులైన ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లో నగదు డిపాజిట్ అవుతుందని చెప్పారు.

# గంజాయిని దగ్ధం చేసిన పోలీసు అధికారులు



మధురవాడ : విశాఖ జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 455 కేసులకు గాను 13 కోట్ల విలువ చేసే 63,879 కేజీల గంజాయిని కోర్టు ఆదేశాల మేరకు కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లో దగ్ధం చేశారు. గత పదేళ్లుగా వివిధ పోలీస్ స్టేషన్లో నిల్వ ఉన్న ఈ గంజాయిని శుక్రవారం కోర్టు ఉత్తర్వుల మేరకు డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రాపర్టీని తనిఖీ చేసి బరువు తూయించి ప్రొసీజర్ ప్రకారం దగ్ధం చేశారు. పాడేరు(89) కేసులు, హుకుంపేట (22), ముంచింగిపుట్ (22), పెదబయిలు (16), అనంతగిరి (39), జీ.మాడుగుల (91), కొత్తకోట (39), రావికమతం (30), రోలుగుంట (69), మాకవరపాలెం (03), అనకాపల్లి రూరల్ (06), కశింకోట (19) మరియు సబ్బవరం (10) కేసులలో ఈ గంజాయిని పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులైన ఎల్.కె.వి. రంగారావు ఐపీఎస్ డీఐజీ విశాఖపట్నం రేంజ్, బాబూజీ అట్టాడ ఐపీఎస్ ఎస్పీ విశాఖపట్నం జిల్లా మరియు డెప్యూటీ కమిషనర్ (ప్రొహిభిషన్ ఎక్సైజ్) టీ.శ్రీనివాస రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఋషికేశ్‌లో చాతుర్మాస్య దీక్ష ముగించుకొని శుక్రవారం విశాఖనగరానికి విచ్చేసిన గురుదేవులు విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు, పరమహంస పరివ్రాజక జగద్గురు శ్రీ శంకరాచార్య సాంప్రదాయ శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామిజీ, ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ సాత్మానందేంద్ర సరస్వతి స్వామిజీకి లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ యం.డి. చొక్కాకుల వెంకటరావు, చొక్కాకుల గోవింద విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com